
# మిసిమి

మాస పత్రిక



జూలై, 1991

వెల రూ. 3/-

The first step is to make her an MP. But matters should not end till she becomes the prime minister.
— Congress MP Rudra Pratap Singh referring to Sonia Gandhi, in The Telegraph.

* * *

Economics has a natural law: supply is determined by the demand. When cocaine stops being consumed, when there's no demand for it...that will be the end of that business.
— *The alleged chief of Colombia's Cali narcotics cartel Gilberto Rodriguez Orejuela*, in Time.

* * *

We have reached the stage where delay is equal to death.
– Mikhail Gorbachov on the transition to a free-market system.

* * *

When Mrs Gandhi was killed, people felt very bad... They are shocked by Rajiv Gandhi's assassination, leader but not so seriously.
— *Tiger Krishnakumar Kittu* in Sunday.

* * *

There is no one like them. They are totally self-sacrificing.
— *N. Ram* on the Tamil rebels, in Newsweek.

* * *

Enough is enough... it is time I moved to Delhi.
— Sharad Pawar

* * *

I am thankful to such a family (of Mr Devi Lal) which committed excesses and the people of the State voted the Congress party to power, —Mr Bhajan Lal.

* * *

Short-term pain cannot be avoided in dealing with long-term maladies.
Mr Manmohan Singh.

* * *

Some say I am going to London to blackmail, others as a beggar. These are trivial, superficial, lightweight, irresponsible statements. — Mr. Gorbachov.

* * *

Our culture is to make and not to break.
— Mr Atal Behari Vajpayee.

* * *

# మిసిమి

*"All that we are is the product of what we have thought," is "We are what we think."* – **Dammapada.**

సంపుటి 2 | జూలై 1991 | సంచిక 24

## విషయసూచిక

ఇల్లాలి ముచ్చట్లు — పురాణం సీత

రూసో — వెంకటేశ్వర రెడ్డి

మత్తుమందులు — రవీంద్రనాథ్

గూడవల్లి — యం.ఎస్. శర్మ

పద్మ విదూషక — గోపాల చక్రవర్తి

అద్వైతం — రావిపూడి

రాజకీయ హత్యలు — మంజులత

**ముఖచిత్రం**

[illegible]
[illegible]
[illegible]

వార్షిక చందా రూ.40/-

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Ifterkar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20.

**Editorial NEST**
B-15, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034.

# God that failed

"God is all powerfull
god is all good"
But terrible things happen:

★ ★ ★

Hitler was evil

He became the century's measure of evil. He exterminated 6 million Jews in camps.

★ ★ ★

Is Saddam evil?

★ ★ ★

But is Aids evil?

It is. But who is responsible the Government and medical research for not finding the cure fast enough?

★ ★ ★

But is nature evil? the cyclone crashed across Bangladesh with a casual violence and left behind an evil result.

★ ★ ★

Is "God and good intentions are not enough to shoot away EVIL.

★ ★ ★

Is the god in exile?

★ ★ ★

"if bad is not bad, how will we know that good is good?"

★ ★ ★

No one commits Evil except in pursuit of "Improvement" at least in the eyes of the doer. Evil is the shadow cast by good.

★ ★ ★

25 సంవత్సరాలు నిండిన

ఇల్లాలి ముచ్చట్లు

# మర్మరింగ్స్

– పురాణం సీత

ఏవండీ లేవదీసుకు పోడం అంటారు గదా, అదీ – కిడ్నాపుల కిందికి వస్తుందా రాదా అని శ్రీవారిని ప్రశ్నించా పత్రిక చూస్తూ.

లేవదీసుకు పోవడం ఏమిటి? కిడ్నాపు లేవిటి అన్నారు హీమాన్. మన రజకుని లేమను మరొక రజకుని బామ్మరిదిగాని కుమారుడుగాని (సిరంజీవి వలెనో శోభన్ బాబు వలెనో నటించి) లేపుకు పోవడం కిడ్నాపు కిందకు వస్తుందా రాదా అని అడుగుతున్నా – వచ్చునంటే వచ్చునని చెప్పండి, రాదంటే రాదని చెప్పండి. నా డవుటేహం తీర్చిగాని మీరు నిద్రపోవలను గాదు ప్రాణాధీశా అని వాక్రుచ్చా. (ఇదివరకు అనేక టైమ్సు చెప్పా భార్యకు భర్తయే జ్ఞాన ప్రకాశము, శబ్దార్థ చంద్రుడూ, అజ్ఞాన సర్వస్వమూ అన్నీను). దానికి మా యిలవేల్పు మరియు జ్ఞానరత్నము 'తలనొప్పిగా యున్నది లలనామణీ, నేడు పొమ్ము, రేపు రమ్ము సందేహములడుగుటకు' అని మాట్లాడ వద్దని మోనోయాక్షన్ చేశారు. 'తలనొప్పి యనుచుంటిరి. తల యొకదుండిన గదా తలనొప్పి. ఏల యీ అతిశయోక్తి' అని నవ్వేశా. నవ్వుకి నవ్వే జవాబు.

'కిడ్నాపంటే యిష్టం లేకుండా ఎత్తుకెళ్ళడం. ప్రపంచంలో తొలి కిడ్నాపుల్లో ముఖ్యమైనది రావణాసురుడు సీతమ్మ వారిని ఎత్తుకెళ్ళడం!'

'తెలిసింది తెలిసింది. రెండోది నన్ను చెప్పనివ్వండి. రుక్మిణీదేవిని శ్రీకృష్ణపరమాత్మ ఎత్తు కెళ్ళడం. స్వామివారు ఎత్తుకెళ్ళడం అమ్మవారి కిష్టమేనే? ఇష్టమైనపుడు నాయికకు కిడ్నాప్ కిందకు వస్తుందా? ఎలోప్‌మెంట్ కేసా?' అన్నానేన్నేను.

'అది కిడ్నాపే కాని పౌరాణిక కిడ్నాప్స్‌లో సామాజిక స్పృహ వుండదు'

అన్నారు మా అనంత పద్మనాభస్వామి. శ్రీవారు పడుకోవడం అలా శేషసాయిలా వుండంచేత అలా వర్ణించాల్సి వచ్చింది. పడుకోవడంలో కూడా ఒక అందం షోకు విలాసం వుంది. స్టయిల్‌గా పడుకోవడం అంటే అదే. మన తెల్ల దుప్పటే మనకు పాల సముద్రం, మన డాబాయే మనకు వైకుంఠం. బుద్ధ భగవానుణ్ని కూడా రిక్లయినింగ్ లార్డ్ అంటారు. నెల్లూరులో రంగనాయక స్వామి వారు కూడా పవ్వలించే వుంటారు. దేవుడికి నిద్రేవిటి? దేవుడు నిద్రపోతాడా! అని నాకు మరో డవుటు. మా వారంటారు ఆయన నిద్రపోవడం మన కిష్టం. ఆయనిద్రపోతే మనం చిలిపి చేష్టలు కొంటె పనులు అనేకం చెయ్యొచ్చు అందుకని – అని నవ్వారు. దేవుడు నిద్రపోతే ఎల్లాగండీ అని వాపోయా. నీకేమి బాధ అన్నారు మా యింటి మహారాజు. మా యింటి మహారాజు అన్నది అరిగిపోయిన ఫ్యూడల్ శబ్దం. మా యింటి

కామ్రేడ్ అని కామ్రేడితం చేద్దామంటే వరస కుదరదు. సోవాట్? దేవుడు నిద్రపోతే నీకేవిటి ప్రాబ్లం అన్నారు స్వామీజీ. మళ్ళీ లేవకపోతే మీకూ నాకూ అందరికీ నష్టమే కదా అని బిక్క మొహం వేశాన్నేను. ఆయన మళ్ళీ లేచే సరికి ఎన్నియుగాలు కల్పాలు నడుస్తాయో – మన వెక్కడుంటాం బూడిద అన్నారు మావారు.

'అవును. నిజమే – మనం వుండనప్పుడు మనకేల యీ గోల' అన్నాన్నేను ఆధ్యాత్మికపు గోతిలోంచి పడి పైకి లేస్తూ

ఆలోచిస్తే ఘటోత్కచుడు శశిరేఖను బలరాముడి జనానానుంచి ఎత్తికెళ్ళి సుభద్రాభిమన్యులకు హ్యాండోవర్ చేయడం కూడా కిడ్నాపు కిందకే వస్తుంది.

'అయితే యీ కిడ్నాపులు సృజనాత్మకమైనవి. సామాజిక స్పృహగాళ్ళది అలాక్కాదు' అన్నారు మా గురువు గారు ఓ కన్నుమూసి ఓ కన్ను తెరుస్తూ. అలా ఎందుకు శుక్రాచార్యుల మెథడ్ అవలంబిస్తున్నారని అడిగితే 'రెండు కళ్ళకీ పవర్ సమానంగా లేదు. కళ్ళజోడు మార్పించుకోవాలి' అన్నారు.

'దానికేం లెండి ఓ కన్ను కన్ను కాదు అన్నారు గదా – సృజనాత్మక కిడ్నాపులేవిటి సార్ సెలవియ్యండి. చిత్తగిస్తా'మని అన్నాన్నేను.

'కిడ్నాపులవల్ల ఆడా, మగా కలిస్తే పిల్లలు పుడతారు. అంచేత అవి సృజనాత్మకమైనవి. సామాజిక స్పృహగాళ్ళ కిడ్నాపుల్లో వర్గకసి, వర్గ శత్రు నిర్మూలన లేదా మీరది చేయాలి యిది చేయాలి అని నిర్దేశించడం వుంటుంది. మొత్తానికి లెనినిజం మార్క్సిజం మావో ఆలోచనా విధానం ద్వారా సాగించే కిడ్నాపులన్నీ బీభత్సరస ప్రధానమైనవి. 'సో టేక్ డవున్' అని మూడు గ్లాసుల మంచి నీళ్ళు తాగారు.

చలంగారి కథల్లో మాట వరసకి మైదానం తీసుకోండి.... అలాంటి లేచిపోవడాన్ని ఏమంటారు?' అని అడిగా.

'దాన్ని సామాజిక స్పృహతో లేచిపోవడమ్సు అంటారు' అన్నారు శ్రీవారు.

'మరి విశ్వనాథవారి చెలియలి కట్టలో సాక్షాత్తూ అన్నగారి భార్య రత్నావళిని తమ్ముడు లేవదీసుకుపోతాడు. దాన్నేవంటారు?'

'ఒళ్ళు పొగరు. కామాజిక స్పృహచేత అంటారు.'

'మరి వేయి పడగల్లో ధర్మారావు తన భార్య అరుంధతిని ఆవిడ పుట్టింటి నుంచి రెండు చేతుల్తో ఎత్తుకుని సుబ్బన్నపేట దాకా నడిచి వస్తాడు. సో వాటీజిట్?'

'అదీ కిడ్నాపే – వాడి పెళ్ళాన్ని వాడు తెచ్చుకోవడంలో పాఠకులకి సస్పెన్స్‌గాని ఎంటర్‌టైన్‌మెంట్‌గాని ఏం వుంటుంది?'

'అవును నిజమే - సహజ కిడ్నాపుల్లో థ్రిల్లు నిల్లు.

'కన్యా రత్నాన్ని ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకోవడంలో సరదా వుంది. థ్రిల్ వుంది. మన తెలుగూ మ్యారేజెస్‌లో పిల్లనెత్తికెళ్ళడం వుంది గదా! కన్యాశుల్కంలో గిరీశం బుచ్చెమ్మను అతి నేక్‌గా కిడ్నాప్ చెయ్యలేదా?' దాన్నే లేవదీసుకుపోవడం కింద. అగ్నిహోత్రావధాన్లు గోలచేశాడు. మన యుగపురుషుడు వీరేశలింగం పంతులుగారు ఎంతమంది బాల వితంతువుల్ని కిడ్నాప్స్ చేయించి పెళ్ళిళ్ళు జరిపించ

లేదు? 'కిడ్నాపుల్లేందే ప్రొగ్రెస్ లేదు' అన్నా సైకి.

'ప్రొగ్రెసేవిటి? కిడ్నాపుల్లేందే రివల్యూషన్ కూడా లేదు రాదు' అన్నారు కనుకొనలనుంచి చిలిపితనం చిందిస్తూ.

కిడ్నాపుల పర్యవసానం ఎప్పుడూ శుభప్రదంగా సుఖాంతమే కావాలి గాని ట్రాజిడీ కారాదు. కిడ్నాపుల చివర మర్డర్లు వుండరాదు. కాని, రాజకీయాల్లో యిటీవల కిడ్నాపు రాజకీయాలు వచ్చాయి. ఎన్నికల్లో సామూహికంగా ఓటర్లని ఎత్తికెళ్ళి దాచెయ్యటాలూ, ముఖ్యంగా ప్రముఖ వ్యక్తుల్ని ఎత్తికెళ్ళడం యివన్నీ కిడ్నాపులే గదా!

త్యాగరాజుగారి శ్రీరామ పంచాయతన మూర్తుల్ని అన్న గారు కిడ్నాప్ చేయలేదా? కనుగొంటినీ శ్రీరామునీ నేడు అని త్యాగయ్యగారు చిరతలు వాయిస్తూ శృతి సరిచేసుకుంటూ పాడింది, కిడ్నాపు వల్లనే కదా! శ్రీకృష్ణుడు గోపికల హృదయాల్ని చేసింది కిడ్నాపే – చరిత్రలో పూర్వం రాణీ సంయుక్తను పృథ్వీరాజు తెల్ల గుఱ్ఱం మీదెక్కించుకుని వూడాయించ లేదా! మొత్తంమీద కిడ్నాప్ అనేది నైతికంగా సమర్థనీయం గాకపోయినా లౌకికంగా సమర్థించదగినదే అనిపిస్తూ వుంది. దొంగతనంగా ఎత్తికెళ్ళి కోసుకుతిన్న జాంపండులాగ కిడ్నాపుల రుచి కిడ్నాపులదే తస్కరించిన కిస్సెస్‌లా.

నిస్వార్థ ప్రజాసేవ లేనట్లే నిస్వార్థ కిడ్నాపులనేవి కూడా లేవు. ప్రతాపరుద్రీయం నాటకంలో ప్రతాపరుద్రుని ఢిల్లీ సుల్తాన్‌గారి తురకలు కిడ్నాప్ చెయ్యడం ఎల్లరెరిగిందే. తమ చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ పట్టుకపోతాన్ అని యుగంధరుడు మళ్ళీ కిడ్నాప్ చేయడాన్ని అహింసాయుత కిడ్నాప్ అనవచ్చు. మాయల మరాఠీ బాలనాగమ్మను కిడ్నాప్ చేయలేదా? బాలవర్ధిరాజు పుట్టి తల్లి చెర విడిపించి తండ్రిని పునర్జీవుతుడ్ని చేసేదాకా పాపం బాలనాగమ్మ మాయల మరాఠీవద్ద అష్టకష్టాలు పడిందే – ఇప్పుడంటే ఉగ్రవాదులు తీవ్రవాదులు కిడ్నాపులు సాగించేస్తున్నారు. కాని పూర్వం కాశీమజిలీ కథల్లో రాక్షసులు కిడ్నాపింగ్స్ నిర్వహించే వారు. రాజకుమార్తెల్ని చెరబట్టి రాక్షసులు హోస్టేజిలో వుంచితే రాజా వీర వెంకటాద్రి విక్రమ సింహాలువెళ్ళి సాహస విక్రమాలు ప్రదర్శించి వారిని విడిపించి తెచ్చి పెళ్ళాడేవారు.

సాహిత్యంలో బాల సాహిత్యంలా కిడ్నాపింగులలో బాల కిడ్నాపింగులని కూడా వుంటాయి. దాన్నే తెల్గులో పిల్లల్నెత్తుక పోవడంఅని కాబోలు అంటారు. ఆసుపత్రుల్లో బాలెంత తల్లుల పక్కలోని పసి పిల్లల్ని కిడ్నాప్‌చేసి మాయం చేస్తూ వుంటారు. పల్లెటూరి ఆడపిల్లల్ని మాయ మాటలు చెప్పి సినిమాల్లో ఛాన్సిప్పిస్తానని పట్నం కిడ్నాప్‌చేసి వ్యభిచార గృహాలకు అమ్మేస్తూ వుంటారు. (చూడుడు – రత్తాలు – రాంబాబు)

సామాన్యంగా ఎత్తుకెళ్ళడాలూ కిడ్నాపింగులూ లోకంలో జరుగుతూనే వుంటాయి. జరగకుండా ఎలా వుంటాయి చెప్పండి. అతి సామాన్యులకేం జరిగినా అది అంత ముఖ్యం కానే కాదు. ఎవడో గొప్పవాడి కూతురో, కోడలో, అల్లుడో, కొడుకో, బామ్మరిదో కిడ్నాపయ్యాడనుకోండి. అదీ న్యూసు. అదీ సంగతి. ఈ మధ్యన దేవుళ్ళ పంచలోహ విగ్రహాలు కిడ్నాపవుతున్నాయి – ఓహో దాన్ని కిడ్నాపనరా, స్మగులవుతున్నాయంటారా? చిత్తం చిత్తం విష్యూ హేపీ కిడ్నాపింగ్స్ అండ్ గుండె పగిలే సింపతీ సార్ ★

## మేధావుల మెతకలు–5

# రూసో

సేకరణ:

– అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

ఆధునిక మేధావులకు ఆద్యుడు జాన్ జాక్ రూసో (1712–78) అని చెప్పొచ్చు. తరువాతి వారందరికీ ఇతడే ఒరవడి పెట్టాడు. బహుశా మేధావులందరిలోకి సమాజాన్ని ఎక్కువగా ప్రభావితం చేసిన వాడు ఇతడే.

18వ శతాబ్దానికి వచ్చేసరికి మతం, మతాధికారుల ప్రభావం సన్నగిల్లింది. ఒక రకమైన శూన్యంతో నిండిపోయింది. ఆ శూన్యాన్ని నింపడం తనొక్కడికే సాధ్యం అనుకొన్నాడు రూసో. శృతులంటే అతడికి విశ్వాసం లేదు. సనాతన మతం, ఆచారాల నుంచి అనుభవాల నుంచి పనికి వచ్చే వాటిని ఏరుకొని ఔదల దాల్చడం పనికిరాని వాటిని పూర్తిగా పరిహరించడం చేయాలన్నాడు. ''మేము దేవతలకు వ్యాఖ్యానం చెప్పే వారి కోవకు చెందిన వారం కాము. అసలు మేము ఆ దేవతలకు సాక్షాత్తు ప్రతినిధులం'' అని భావించేవాడు రూసో. ''సమాజానికి రోగాలు వస్తాయి. వాటిని నిదానం చేయగలం. మందు మాకు వేసి వాటిని కుదుర్చగలం. దానికి తగ్గ సూత్రాలు మా దగ్గర ఉన్నాయి'' అన్నాడు. దేవలోకం నుంచి దొంగతనంగా నిప్పును మానవాళి కోసం తెచ్చి అందించిన ప్రమీథ్యూస్ తమ నాయకుడన్నాడు.

అతడి కంటె పెద్దవాడైన వోల్టేర్ లాంటి దార్శనికులు దైవ పీఠాలను బద్దలు కొట్టి, వివేచనను, హేతువును సింహాసనం ఎక్కిస్తుంటే, రూసో ఆధునికయుగ ముఖ్య లక్షణాలన్నింటిని కౌగిలించుకొన్నాడు. ఆనాడు సమాజంలో ఉన్న యథాతథ స్థితిని పూర్తిగా కూలదోసే హక్కు తనకుందన్నాడు. అట్టడుగు నుంచి సమాజాన్ని తను కనుగొన్న సూత్రాల కనుగుణంగా పునర్నిర్మించే అతడి శక్తిపై అతడికి పూర్తి విశ్వాసం ఉంది. దీనినంతా రాజకీయ ప్రక్రియ ద్వారా సాధించవచ్చుననుకొన్నాడు. మానవుని ప్రవర్తనను నిర్దేశించేది, నియంత్రించేది కేవలం తార్కిక బుద్ధి (వివేచన = Reason) మాత్రమే కాదు. సహజాతం (instinct) అంతర్బుద్ధి (Intuition) ప్రచోదనం (impulse) ల పాత్ర ఎంతో ఉందని గుర్తించాడు. ఇది చాలా ముఖ్యమైన విషయం.

ఇతడు ఫ్రెంచి విప్లవానికి (1789) పదేళ్ళు ముందే గతించినా, ఆ విప్లవానికి స్ఫూర్తి ఇతడిదేనని, ఇతని సమకాలీనులు ఇతనినే విప్లవానికి బాధ్యుణ్ణి చేశారు. ఐరోపా అంతటా పాత తరహా రాజ్యాలు కూలిపోవడానికి అతడే మూలం.

సమకాలీనుల మీద అతడి ప్రభావం ఎంతగా పడిందంటే, రూసో భావ సంపదకు ''నేను దగ్గరంటే, నేను దగ్గర''ని వారంతా పోట్లాడుకొనే వారు. సమకాలీనుల మీద, తరువాతి తరాల మీద అతడి ప్రభావం విపరీతంగా పడింది. దీనిని మనం ఐదు భావనల సాయంతో పరిశీలించవచ్చు.

మొదటిగ, విద్యాపరంగా అతడి ప్రభావాన్ని చూసినట్లయితే, దాని సంగతి అతడు రాసిన ఎమీల్ (Emile) గ్రంథం చెబుతుంది. దీనిలో అతడు, ప్రకృతి అంటే ఆధునిక మానవుని కున్న భావాలపై ధ్వజమెత్తాడు. ప్రకృతి ఆరాధనకు అతడు శ్రీకారం చుట్టాడు. నాగరికతలోని కృత్రిమత్వాన్ని, అభాసను ఉతికి ఆరవేశాడు. ఆరుబయటి గాలిమీద అభిరుచికి, తాజాతనం, సహజత్వాలను అయత్న కృతత్వాలను (Spontaneity) కోరడానికి ఇతడే చాలావరకు కారణం. చన్నీటి స్నానాలు, క్రమబద్ధ వ్యాయామం, ఆటలు శీలాన్ని పెంచుతాయి. వారాంతాల్లో ఊరు బయటి కుటీరాలకు తరలి వెళ్ళడంలాంటి భావనలకు అతడే పితామహుడు.

రెండవది హేతువుకు అంటే తార్కిక బుద్ధికి పరిమితులున్నాయన్నాడు. అంటే దీని అర్థం మనస్సు ఏమీ చేయలేదని కాదు. ఈ మనస్సు వెనుక, మనం ఇంకా వాడుకోని కావ్య అంతర్దృష్టి (Poetic insight) అంతర్బుద్ధులు (intuition) న్నాయి. ఇవి తార్కిక బుద్ధిని (హేతుత్వాన్ని) అదుపు చేస్తాయి. ఈ విషయాన్ని అతడు తన Confessions లో- ప్రతిపాదించాడు. ఇది మూడవ భావన. ఇదే ఆధునిక కాల్పనిక ఉద్యమానికి, అంతఃపరీక్షణ సాహిత్యానికి అంటే స్వీయ విశ్లేషణ సాహిత్యానికి దారితీశాయి.దీనిద్వారా ఒకడు 'వ్యక్తి'ని దర్శిస్తాడు. పునర్వికాస ఉద్యమం సాధించింది ఇదే. దీనిద్వారా అంతరంగంలోకి చొచ్చుకుపోయి ప్రతి ఒక్కడు అక్కడి తన స్థితి గతులను దర్శించవచ్చు. సాహిత్యంలో మొదటిసారిగా హృదయం లోపలి ప్రక్కను బయటకు తిరగవేసి చూపడం జరిగింది – ఇదే ఆధునిక సాహిత్య ముఖ్య శీల లక్షణం.

ఇహ రూసో ప్రాచుర్యంలోకి తెచ్చిన నాలుగవ భావన మిగతా అన్నింటిని తలదన్నింది.అదేమంటే: సమాజం తన ఆదిమ సహజ స్థితి నుంచి ఆధునిక నాగరికతా భాసకు పరిణామం చెందడంలో మానవుడు చెడిపోయాడు, కలుషితుడయ్యాడు. మానవుడు తన సహజ స్వార్థ స్థితినుంచి అహంకారాన్ని ఆత్మసమ్మానాన్ని ప్రదర్శించేవాడుగా మారిపోయాడు. ఆత్మ సమ్మానం అంటే, ఇతరుల దృష్టిలో తానేమిటో అంచనా వేసుకొని, ఇతరులు తనను గురించి ఏమనుకొంటున్నారో అనే దాని ఆధారంగా, ధనం, అధికారం, బలం, తెలివితేటలు, నైతికాధిక్యతలతో ఇతరుల మీద తన ప్రతిమను ముద్రించడం. ఈ విధంగా అతడి సహజసామర్థ్యం అహమహమికగా, ఆర్జనాత్మకంగా మారుతుంది. దీనితో అతడు తాను ప్రత్యర్థులుగా చూసే ఇతరుల నుంచేకాక, తనకు తానే దూరుడవుతాడు, బాహిరకుడవుతాడు. ఇటువంటి బాహిరత (Alienation) మనిషికి మానసిక వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి లక్షణం – పైకి కనిపించడం ఒకటి, లోపలి వాస్తవం మరొకటి.

అతడి ఐదవ భావన పెట్టుబడిదారీ విధాన విమర్శలో ఉంది. ఇందులో అతడు ''ఆస్తి – దానిని ఆర్జించడంలో పోటీ'' బాహిరకతకు ప్రథమ కారణంగా చెప్పాడు. ఈ భావననే ఆ తరువాత మార్క్స్ ఇతరులు కొల్లగొట్టారు.

అతడి దృష్టిలో ''సహజమైంది'' అంటే మౌలికమైంది సంస్కరింపబడక ముందరిది సంస్కృతి ఏర్పడక ముందరిది. సంస్కృతి సమస్యలను తెచ్చి పెడుతుంది. ఎందుకంటే అది మనిషికి మనిషికి మధ్య ఏర్పడే సంబంధాలు. ఈ సంబంధాలు అతనితోని దుష్ట ప్రవృత్తిని లేవదీస్తాయి.

అతడు ఎమీల్‌లో అంటాడు: ఒక మనిషి ఉచ్ఛ్వాస నిశ్వాసలే రెండో వాడికి ప్రాణఘాతకం.... ఈ విధంగా మానవుడు నిరసించే సంస్కృతి పరిణామి, కాల్పనికం, మానవ ప్రవర్తన నియంత్రిణి. సంస్కృతిని నీవు మార్చడం ద్వారా – సంస్కృతిని పుట్టించిన పోటీ శక్తులను అంటే సామాజిక ఇంజనీరింగ్‌ను మార్చడం ద్వారా–మానవ సంబంధాలను అభివృద్ధి పరచవచ్చు. పూర్తిగా మార్చివేయవచ్చు.

ఈ ఐదు భావనలు ఆధునిక చింతన యొక్క ఆకృతిని తీర్చిదిద్దాయంటే అతిశయోక్తికాదు. దీనికి కారణం అతడు విస్తృతంగా చదివాడు. డేకార్ట్‌ని, రబెలియాని, పాస్కల్‌ని, లైబ్‌నిట్స్‌ని, బెల్‌ని, కార్నెలీ, లాక్‌లను, మాంటేగ్‌ని ఔపోశనపట్టాడు. ప్రపంచంలో ఎప్పుడూ ఏ మానవుడికీ లేని మానసిక శక్తులు అతడికి దత్తమయ్యాయని అంటూ, ''అతడు నూతనంగా దేనినీ కనిపెట్టకపోయినా ప్రతి దానికీ వేడినీ వాడినీ జోడించాడని'' జర్మేన్ డి స్టేల్ అంది.

1712లో జాన్ జాక్ రూసో జెనీవాలో ఐజాక్ సిజానె బెర్నార్డ్‌లకు జన్మించాడు. తల్లి ధనిక కుటుంబం నుంచి వచ్చింది. అతడు పుట్టిన కొద్ది కాలానికే ఆమె గతించింది. తండ్రి గడియారాలు తయారు చేసేవాడు. రూసో కుటుంబం పాలకవర్గానికి చెందింది కాకపోయినా వీరికి వోటు వేసే హక్కు మాత్రం ఉంది. వీరికి కొన్ని ప్రత్యేక హక్కులున్నాయి. ఈ కుటుంబం నేపథ్యాన్ని పురస్కరించుకొని అతడు ఒక రకం మితవాదిగా తయారై వోటులేని మూకను అసహ్యించుకొనే వాడు.

రూసోకు అక్క చెల్లెళ్ళు లేరు కాని, ఒక అన్న మాత్రం ఉన్నాడు. రూసోకి తల్లి పోలికలు వచ్చాయి. తల్లి చనిపోవడంతో తండ్రి తల్లిని పోలిన అతనిని అతి గారాబం చేశాడు. లేదా అతిగా దండించాడు. పిల్లవానిలో తండ్రి, భార్యను చూశాడు. తండ్రి తనను పెంచిన ఈ తీరు గురించే ''ఎమీల్''లో రూసో రాస్తాడు. ''అత్యాశ, నియంతృత్వాలతో గూడిన ముందు చూపులేని తండ్రి పెంపకం కంటె ఆలోచన లేకుండా పెంచే తల్లుల స్నిగ్ధత్వం వందరెట్లు మెరుగు'' పాపం! ఇతడికంటె ఇతడి అన్న తండ్రి క్రౌర్యాన్ని ఎక్కువగా రుచి చూశాడు. 1723లో అన్న ఇంటినుంచి పారిపోయాడు. మరల తిరిగి రాలేదు. తరవాత తండ్రి, ఆ తరవాత పెంపుడు తల్లి మరణించారు. ఆ తరవాత రూసో గూడ ఇంటినుంచి వెళ్ళిపోయి మేడమ్ ఫ్రాంకాజ్ – లూయీ డి వారెన్స్ అనే ఫ్రెంచి భద్రమహిళ రక్షణలో పెరగడానికి అతడు కాథలిక్‌గా మారవలసివచ్చింది. తండ్రి ఏమో అతడిని కాల్వినిస్టుగా పెంచాడు.

రూసో ఆమె దగ్గర 14 సంవత్సరాలు (1728–42) పెరిగాడు. ఈ దశలో అతడు కొంతకాలం పాటు ఆమెకు ప్రియుడుగా కూడా ఉన్నాడు. మధ్య మధ్య ఇతరులతో చెక్కర్లు కొట్టాడు. ముప్పయ్యో ఏటిలో పడేటప్పటికి అతడు పరాలంబన జీవిగా, ముఖ్యంగా ఆడవాళ్ళ మీద ఆధారపడి బ్రతికాడు. కాని ఏమీ ప్రయోజకుడు కాలేకపోయాడు. ఈ లోపల పదమూడు రకాల ఉద్యోగాలు చేశాడు. 1743లో వెనిస్‌లో ఫ్రాన్స్ రాయబారి కోమ్ట్ డి మాంటేగ్ దగ్గర కార్యదర్శిగా పదకొండు నెలలు చేసిన తరవాత ఉద్యోగానికి ఉద్వాసం జరిగింది. అరెస్టు కాకుండా తప్పించుకోవడానికి నానా పాట్లు పడి పారిపోవలసి వచ్చింది. ఈ సందర్భంలో మాంటేగ్ అంటాడు. ''నా కార్యదర్శి

వట్టి నికృష్టుడు, బడాయి కోరు, ఒక రకం ఉన్మాది, తనెంతో గొప్ప వాడిననుకొనే గర్వి''

1745లో తన కంటె పదేళ్ళు చిన్నదైన థెరెసా లెవాసర్ అనే ఒక చాకలి అమ్మాయిని కలిశాడు. ఆమె అతడికి శాశ్వత ప్రాతిపదికపై ఉంపుడు గత్తెగా ఉండిపోవడానికి అంగీకరించింది. దీనితో చుక్కానిలేని అతని జీవన నౌకకు కొంతవరకు కుదురు లభించింది.

విజ్ఞాన సర్వస్వం సంపాదకుడు, ఫ్రాన్స్ పునర్వికాస యుగముఖ్యుడు అయిన డెనిస్‌డి డెరాట్ జైలులో ఉన్నాడు. రూసో ఆయనను చూడడానికి వెళ్ళినప్పుడు దారిలో ఒక వార్తాపత్రికలో ఒక 'వ్యాస రచన పోటీ'' ప్రకటనను చూశాడు. ''శాస్త్రాల కళల పునర్జన్మ నైతిక విలువల అభివృద్ధికి దోహదం చేసిందా?'' అనే శీర్షిక మీద వ్యాసరచన పోటీని డి జాన్ అకాడమీ నిర్వహిస్తున్న ప్రకటన అది.

ఈ సంఘటన 1750లో జరిగింది. ఇది అతని జీవితంలో పెద్ద మలుపు. ఎందుకంటే అతడు ఆ శీర్షికపై వ్యాసం రాయడం దానికి ప్రథమ బహుమతిని పొందడం జరిగాయి. అందరూ కళలూ శాస్త్రాలను సమర్థిస్తూ రాస్తారవిఅతడికి తెలుసు. అందుకని అతడు అందరిలాకాక ప్రకృతి ఔన్నత్యాన్ని సమర్థించాడు. ఆ ప్రకటన చూసినప్పుడు అతడికి ఏదో ఆవేశం కలిగింది. ''నాలో సత్యం, ధర్మం, స్వేచ్ఛల కోసం ఏదో ఆవేశం ఉవ్వెత్తున లేచిపడింది. నాకు తెలియకుండానే నా కళ్ళవెంట నీళ్లు జాలువారాయి. చొక్కా తడిసిపోయింది. ఇదంతా నాకు తెలియకుండానే జరిగింది. అక్కడికక్కడే వ్యాసం రాయాలని తీర్మానించుకొన్నాను'' ఆ వ్యాసంలోని అంశాలే తరువాతి అతని దర్శనానికి ప్రాతిపదిక అయ్యాయి.

వాస్తవానికి ఆ వ్యాసంలో అసలు పస ఏమీ లేదు. ఈ నాడది చదవడానికి నడిచేది కాదు. ప్రఖ్యాత విమర్శకుడు జూల్స్ లేమాత్ర్ ఇలా అన్నాడు. ''ఈ సంఘటన రూసోను దేవుణ్ణి చేసింది. మానవాళి బుద్ధిహీనతకు ఇంతకంటె పరమ నిదర్శనం మరొకటి లేదు'' 1752లో ఆరంభించి, ఆ తరువాత పూర్తయి పదేళ్ళకు వెలుగు చూసిన అతడి 'సామాజిక ఒడంబడిక' సిద్ధాంతాన్ని అతడు జీవించి ఉండగా ఎవరూ చదవలేదు. ఆరోజుల్లోని 500 గ్రంథాలయాలను పరిశీలిస్తే ఈ గ్రంథం ఒక్కటంటే ఒక్క గ్రంథాలయంలో మాత్రమే ఉంది. రూసోని ఆరాధించడం వేరు. అతడి ''రాజకీయ చింతన'' ప్రభావం వేరు. అతడిని ఆరాధించడం రెండు పుస్తకాల మీద కేంద్రీకృతమైంది. ఒకటి, ''ఇద్దరు ప్రేమికుల ఉత్తరాలు'' అనే అతడి నవల. మొదటి నవలాకారుడైన రిచర్డ్‌సన్ రాసిన ''క్లారిస్'' నవలను ఇతడు అనుకరించాడు. ఈ కథలో ఒక యువతి వెంటపడడం, విమోహితను చేయడం, పశ్చాత్తాపం, దండనలాంటి విషయాలు మంచి రసవంతంగా, కౌశలంతో పాఠకుల - ముఖ్యంగా స్త్రీ పాఠకుల - లోలుపత లాలసలను సంతృప్తం చేసే విధంగా రాశాడు. దీనిని ఆర్చి బిషప్ (పారిస్) ఇలా విమర్శించాడు. ''అది పైకి నీతిని బలపరుస్తున్నట్లే కనిపించినా, వాస్తవానికి విషయ వాంఛలను రెచ్చగొడుతుంది.'' ఆర్చి బిషప్ విమర్శతో దాని అమ్మకాలు పెరిగిపోయాయి. దీనికి తోడు రూసో ''ముందు మాట''లో ''ఈ నవలలో ఏ ఒక్క పేజీని చదివిన ఏ అమ్మాయి అయినా పతనమైనట్లే, ఎందుకంటే మంచి ఆడపిల్లలు ప్రేమ

కథలు చదవరు'' అని పేర్కొన్నాడు. దీనితో ''మంచి ఆడపిల్ల'' లంతా ఈ నవలను తెగ చదివేశారు. అవసరమైతే దాని లోని నీతి వాక్యాలను ఉటంకించి తమ చర్యను సమర్థించుకొనేవారు.''

రెండవ పుస్తకం ఎమీల్ (Emile) (1762). ఇందులో ''ప్రకృతి దానికి మానవుడు చేసే ప్రతిస్పందన'' గురించి చెప్తుతూ, నాటి బుద్ధిజీవులను విమర్శించాడు ముఖ్యంగా నాస్తికులను కేవలం ప్రకృతి నివేచనలు ఆధారంగా దేవుణ్ణి విశ్వసించే ఆస్తికలను ఎండగట్టాడు. ''వీరంతా ఛాందసులు. ప్రతిదీ తెలుసన్నట్లు నటిస్తారు. ప్రతి దానిని శంకిస్తారు. వీరంతా విశ్వాసాన్ని తక్కువగా అంచనా వేయడం వల్ల సత్పురుషులను దెబ్బతీస్తున్నారు. మానవాళి గౌరవించే ప్రతి దానిని వీరు తమ పాదాల క్రింద వేసి తొక్కుతున్నారు. మతం నుంచి బాధాతప్తజనం పొందే సాంత్వనాన్ని వీరు దక్కకుండా చేస్తున్నారు. ధనవంతులను, అధికార మదోన్మత్తులను అదుపుజేసే ఆ ఒక్క శక్తిని వీరు కాదంటున్నారు.''

మరీ ఇటువంటి విమర్శ ఒంటి కొమ్ము కాసినట్లుగా ఉంటుందేమోనని బాగా వేళ్ళూనిన క్రైస్తవ మతంలోని అద్భుతాలను మాహాత్మ్యలను, అంధ విశ్వాసాలను మరో ప్రక్క దుయ్యబట్టాడు. ఇతడేదో ''ద్వంద్వ క్రీడ'' ఆడుతున్నాడని మతవాదులు వెంటనే పసిగట్టేశారు. వారు అనుకొన్నట్లుగానే కాథలిక్కుగా మారిన అతడు, జెనీవా పౌరసత్వం కోసం కాల్వినిజాన్ని కౌగిలించుకొన్నాడు.

ఎమీల్ లో కాథలిక్కులకు వ్యతిరేకంగా రాసిన విషయాలకు పారిస్ పార్లమెంటు అభ్యంతరం తెలిపి, ఆ గ్రంథాన్ని న్యాయ ప్రాసాదానికి ఎదురుగా తగలబెట్టించింది. అతడి అరెస్టుకు ఆదేశించింది. స్నేహితులు ఈ విషయాన్ని ముందుగా తెలియ జెయ్యడంతో, అతడు పలాయనం చిత్తగించాడు.

రూసో ఆ రోజుల్లో మొత్తం మీద జీవితాన్ని ప్రయోజకత్వం తోనే సాగించాడని చెప్పాలి. అయినా ఎప్పుడూ తన ఆరోగ్యాన్ని గురించి, స్థితిగతుల గురించి ఇతరుల సానుభూతి కోసం అర్రులు సాచినట్లు కనిపిస్తాడు. ప్రకృతి తనను బాధలు పడడానికే మలిచిందని చెప్పుకొన్నాడు. అతడికి పుట్టుకతోనే శిశ్నరంధ్రం ఉండవలసిన చోటకాక వేరో చోట ఉంది. దీనితో అతడు మూత్రవ్యాధితో బాధపడేవాడు. ''ఆడవాళ్ళ మధ్య ఉన్నప్పుడు, వాళ్ళతో మాటలు పూర్తయ్యేదాక అగవలసి వచ్చేది...ఏదైన మెట్టచాటుకు వెళదామా అంటే అక్కడి ఆడవాళ్ళు నన్ను ఆపి మాట్లాడిస్తుండే వారు.... నాకు ఒక పాడు బడ్డగోడగాని, మూలగాని, నా ''పని'' తీరడానికి లభించక బాధపడ్డాను.'' ఇది ఆత్మదయనీయత (Self Pity) కంటె భిన్నం కాదు.

మరోసారి తన వాదాన్ని బలపరుచుకోవడం కోసం తాను ఎంతో మంచి ఆరోగ్యవంతుణ్ణని చెప్పుకొనేవాడు. అతడు ఇంగ్లాండ్ కు నౌకాయానం చేస్తున్నప్పుడు, అతడితో కలిసి ప్రయాణించిన డేవిడ్ హ్యూమ్ అతడి ఆరోగ్యాన్ని గురించి ఇలా రాశాడు. ''గడ్డకట్టుకుపోయే చలిలో అతడు ఏకబిగిని పది గంటల కాలంపాటు డెక్ మీద నిలబడ్డాడు. అయినా అతడికి ఏమీ కాలేదు''

''ఈ ప్రపంచంలో నేను పడ్డన్ని కష్టాలు ఎవరూ పడలేదు. నేను కార్చినన్ని కన్నీళ్ళు మరెవ్వరూ కార్చలేదు.'' అని

చెప్పుకొనే అతని ఆత్మ దయనీయత వెనుక అహంకారం గూడా ఉంది. ''నా కష్టాలతో పోలిస్తే నీ కష్టాలెంత! నాలాగే ప్రేమించగల వాడు ఇక పుట్టాల్సిందే నా లాంటి మంచి స్నేహితుడు మరెవ్వరూ లేరు.... నా కంటె మంచివాణ్ణి, హృదయం కాగలిగిన వాణ్ణి, సున్నితమైన వాణ్ణి చూపండి... రాబోయే తరాలు నాకు బ్రహ్మరథం పడతాయి... యూరపు అంత టిలో ఏదైనా వివేకవంతమైన ప్రభుత్వం ఉంటే, అది నా పేర విగ్రహాలు వేసి ఉండవ లసింది'' – ఇలా సాగాయి అతని రాతలు. వీటిని చూసి ఎడ్మండ్ బర్క్ ఇలా అన్నాడు. ''ఉన్మాదానికి చేరువైన స్థాయిలో అతడికి గర్వం అనే దుర్గుణం ఉంది''

అహంకారి, తగువుల మారిఅయిన అతడు అంతమంది స్నేహితులను ఎలా సంపాదించగలిగాడు? గమ్మత్తు ఏమి టంటే, అతడి వ్యాసం విజయవంతం అయ్యాక, ప్రతి చోట అతడు, ''ప్రకృతి తురుపు ముక్క''ను ఉపయోగించాడు. తన మోటు తనాన్ని, గ్రామ్యాన్ని కప్పిపె ట్టుకోవడానికి మారు, దానిని నొక్కి వక్కా ణించేవాడు. మేధావులను అనుకరించడం ఫ్యాషన్‌గా ఉన్న రోజుల్లో రూసో ఆ అనుక రణకు వ్యతిరేక పంథాను తొక్కాడు. దానితో అతడు ఫ్యాషన్‌బుల్ సర్కిల్స్‌లో ''తెలివైన ప్రకృతి పశువు'' ''ఎలుగు గొడ్డు'' అని పేర్లు పొందాడు. ఆచారం కన్న అనుభూతిని, సభ్యప్రవర్తన కన్న హృదయ స్పందనను అతడు నొక్కి చెప్పే వాడు. ''నా అనుభూతులను నేను దాచు కోను. అవి నన్ను మర్యాదస్తునిగా ఉండనీ యవు. సూత్రప్రాయంగా చెప్పాలంటే సభ్య సంస్కారాదులు లేని వాణ్ణి. మొరటు వాణ్ణి.'' ఈ రకమైన దృక్పథం అతడి లక్ష్యానుగుణంగానే ఉంది.

''సత్యం సర్వదా వద'' – తన ధ్యేయ మని చెప్పుకొన్నాడు. తన నిజాయితీని నిరూపించుకోవడానికి తన సెక్స్ రహస్యా లన్నీ పూసగుచ్చినట్లు బహిర్గతం చేశాడు. యువకుడుగా ఉన్నప్పుడు టురిన్‌లో చీకట్లు కమ్మిన వీథుల్లో తిరుగుతూ, ఆడ వాళ్ళకు ''లాగులేని ముడ్డి''ని ప్రదర్శిం చాడు. ''అలా చేయడంలో నేను పొందిన ఆనందం అంతా ఇంతా కాదు'' తన స్వపీ డన కామాన్ని (Masochism) వర్ణిం చాడు. '' నా పిరుదుల మీద మేడమ్ లాంబ్రసీర్ కొడుతూ ఉండే ఎంతో హాయి అనిపించేది'' ''యజమానురాలు పాదాల చెంత, ఆమె ఆదేశాల కోసం క్షమ కోసం పడి ఉండడం తియ్యగా ఉండేది'' (Con fessions అనే అతడి గ్రంథం చూడండి) మేడమ్ డివారెన్స్‌ను తోటమాలితోపాటు పంచుకొని అనుభవించానన్నాడు. ఒక చూచుకం (nipple) లేని అమ్మాయితో పండుకోవలసి వచ్చినప్పుడు తాను ఎలా విఫలమైందీ వర్ణించాడు. ''ఆ అమ్మాయి అంది గదా – 'ఆడవాళ్ళ జోలికి మరె ప్పుడు రాకు. పోయి గణితం చదువుకో' ఇవన్నీ బహిర్గతం చెయ్యడం ద్వారా తాను సత్యసంధుడనని బుజువు చేసుకొంటు న్నాననుకొన్నాడు. కాని జాగ్రత్తగా అతడి Confessions చదివితే అవి అన్నీ అర్ధస త్యాలనీ, అతడి నిజాయితీ, అతడి కనుకూ లమైన నిజాయితీ అని అర్థమవుతుంది.

ఇంతవరకు అతడి సత్యప్రియత్వం మాటనే చెప్పాము. మరి అతడి నైతిక స్థాయి మాటేమిటి? అతడి పెంపుడు తల్లి, ఉంపుడుకత్తె అయిన మేడమ్ డి వారెన్స్ తోడి అతడి సంబంధాలను పరిశీలించినట్ల

యితే ఈ విషయం తెలుస్తుంది. ఆమెతో అతడు చాల నికృష్టంగా వ్యవహరించాడు. అతడు పేదరికంలో ఉన్నప్పుడు అతడిని చేరదీసి పేదరీర్చి ఆదుకొంది. ఆమె చివరలో కడుదారిద్ర్యాన్ని అనుభవిస్తుంటే తిరిగి అతడేమి చేశాడు. ధనం ఉండి కూడ, ఆమెకు అతి స్వల్పంగా డబ్బు పంపి, ఇంకా ఎక్కువగా పంపితే, ఆమె చుట్టూ ఉన్న దగుల్బాజీలు మేసేస్తారన్నాడు. ఇది మిషమాత్రమే. ఆ తర్వాత ఆమె అనేకసార్లు అతడిని వేడుకొంటే, కనీసం సమాధానం కూడా పంపలేదు. ఆమె, సరిగా తిండి గడవక, 1761లో మరణించింది. ఈ ఇద్దరిని ఎరిగిన కోష్ట్ డి చార్మేట్ ఆమె చేసిన సహాయానికి అతడు చూపిన కృతఘ్నతకు రూసోను గర్హించాడు.

ఏ రకమైన సాపవాదాలు లేకుండా అతడు స్త్రీని ప్రేమించగలడా? అతడు చెప్పుకొన్నట్లు అతడు జీవితంలో గాఢంగా ప్రేమించిన ఒకే ఒక స్త్రీ సోఫీ. అతడు నిజంగానే ప్రేమించి ఉండవచ్చు. కాని అతడు ఆమెకు రాసిన ఉత్తరాలు రాయడంలో ఒక జాగ్రత్త తీసుకొన్నానన్నాడు. ఒకవేళ ఆ ఉత్తరాలు బయట పడడం జరిగితే, నష్టం ఆమెకు కలిగేట్టు రాశానన్నాడు. అదీ అతడి ప్రేమ.

అతడి జీవితాంతం అంటే ముప్పై మూడేళ్ళపాటు అతడినే అంటిపెట్టుకొని ఉన్న థెరిసాపై ప్రేమలేశం గూడ సారించ లేదు. విషయలంపట సంబంధమైన లైంగిక వాంఛలన్నీ ఆమెతోనే తీర్చుకొన్నాడు. ఆమెతో సంబంధం పూర్తిగా లైంగికం మాత్రమే. ఆమెను ఎప్పుడూ ఒక మనిషిగా ఒక వ్యక్తిగా పరిగణించలేదు. ''నేను ఆమెకు రాశాను – 'నిన్ను ఎప్పటికీ వదలిపెట్టను. కాని నిన్ను పెళ్ళిచేసుకోను.'' కాని కొంతకాలం తరవాత ఉత్తుత్తి పెళ్ళి కొద్దిమంది స్నేహితుల సముఖంలో చేసుకొన్నాడు.

ఆమెకు సరైన హోదా ఇవ్వక పోయినా, ఆమెను గురించి అతడు రెండు మంచి మాటలు చెప్పాడు; ''ఆమె చాలా మంచిది, సరళ మనస్క. వగల సెగలు లేవు. కోమలి. మంచి సలహాలిచ్చేది''. ఈమెను గురించిన అసలు సంగతి మనకు 1764లో రూసోను ఐదుసార్లు కలిసిన బాస్వెల్ ద్వారా తెలుస్తుంది. ఆమెతో బాస్వెల్ ఇంగ్లాండ్ కు కలిసి పయనించవలసి వచ్చింది. ఆమెకు లంచం పెట్టి, రూసో ఆమెకు రాసిన రెండు ఉత్తరాలను కాజేశాడు. ''నేను ఆయనతో ఇరవైరెండేళ్ళనుంచి ఉంటున్నాను. నన్ను ఈ దేశానికి రాణిని చేస్తానన్నా ఆయనను వదిలిపెట్టను'' మరోసారి బాస్వెల్ ఆమెతో కలిసి పయనించినప్పుడు, ఏ మాత్రం కష్టంలేకుండా తేలికగా అతడికి లొంగిపోయింది. ఈ సంగతి సవివరంగా బాస్వెల్ డైరీలో రాసుకొన్నాడు. ఆ భాగాన్ని తరవాత కత్తిరించి పబ్లిషరు ప్రకటించాడు. కత్తిరించిన ఖాళీని ''నిందా వాక్యాలు'' అని పూరించి ప్రకటించారు. కత్తిరించిన వారు పూర్తిగా కత్తిరించకుండా ఒక వాక్యాన్ని వదిలిపెట్టారు. ''నిన్న ఉదయం ఆమెతో షడుకొన్నాను. ఒకసారి చేశాను. మొత్తం పదమూడు సార్లు'' దీనిని బట్టి ఆమె సరళ మనస్క తెలివి తక్కువది అనిపించదు. రూసో ఆమెను ఎలా ఉపయోగించుకొన్నాడో, ఆమె గూడ అతనిని అలాగే ఉపయోగించుకొంది. ''నీ వొకందుకు పిలిస్తే, నేను ఒకందుకు వచ్చానన్నట్లుంది'' వారి సంబంధం

థెరెస్సా మొదటి బిడ్డను 1746–47లో కన్నది. ఆ బిడ్డ ఆడో, మగో తెలియదు. నలుగురిలో తలెత్తుకు తిరగాలంటే ఆ

బిడ్డను వదిలెయ్యమన్నాడు. ఆమె అతి కష్టంమీద ఒక పెద్ద నిట్టూర్పుతో అంగీకరించింది. మంత్రసాని ఆ బిడ్డను పొత్తిళ్ళలో పెట్టి ఆసుపత్రిలో వదిలివేసింది. మొత్తం రూసోకు ఐదుగురు సంతానం. వారి జనన తేదీలను అతడు ఎక్కడా రికార్డు చేయ లేదు. వారి గురించి అతడు పట్టించుకో లేదు.

మొత్తంమీద రూసో తన శీలాన్ని గుప్తంగా ఉంచలేకపోయాడు. తన శీలాన్ని అప్పుడప్పుడు ప్రైవేటు ఉత్తరాల ద్వారా సమర్థించుకోవలసి వచ్చింది. 1764లో తన నాస్తికత్వం మీద రూసోచేసిన దాడిని తిప్పి కొట్టడానికి వోల్టేర్ ఒక ఆకాశరామన్న కరపత్రం వేశాడు. అందులో ''రూసో తన ఐదుగురి సంతానాన్ని గాలికి వదిలేశాడని, అతడు సిఫిలిస్ వ్యాధి పీడితుడని, హంతకుడని'', రాశాడు. ఈ ఆరోపణలకు రూసో సమాధానాలు ఇచ్చాడు. వాటిని ప్రపంచం విశ్వసించింది. అతడు ఇచ్చిన సమాధానాలలో పిల్లలను వదిలివేయడానికి అతడు చెప్పిన సమర్థన ఇలా ఉంది. ''నేను ఆ రోజుల్లో దుర్మార్గులైన నీతిబాహ్యులైన, దైవభీతిలేని మేధావులతో తిరగాను వారు అమాయకమైన నా బుర్రలోకి పిల్లలను అనాథలుగా వదలివెయ్యాలనే భావాన్ని చొప్పించారు'' అంతేకాదు. పిల్లలు ప్రతి దానికి అడ్డం అన్నాడు. మరొకసారి నేను వారిని పోషించలేక వదిలివేశానన్నాడు. అనాథశరణాలయాలకు పిల్లల్ని అప్పగించడం ఎంతో మంచిది అన్నాడు.

ఇవన్నీ చూస్తుంటే మామూలు మనుష్యుల్లాగే మేధావులూ, అహేతుకంగా, అన్యాయంగా, ఛాంధసంగా, మూర్ఖంగా ఉండగలరని అనిపిస్తుంది.

రూసో జీవితంలో నిజంగా ప్రేమించానని చెప్పిన స్త్రీ సోఫీ. ఆమె మాటల్లో అతడేమిటో చూదాం. 1813లో ఆమె బాగా ముసలిది అయిన తర్వాత, ఆమె అతడిని గురించి ఇలా అంది'' అతడు నన్ను భయపెట్టేటంత వికారంగా ఉండేవాడు అతడి ప్రేమ అతడిని అందంగా మార్చలేకపోయింది. కాని అతడొక దయనీయమైన వ్యక్తి, నేను అతడిని స్నిగ్ధతతో, దయతో చూచేదానిని. అతడొక ఆసక్తికరమైన పిచ్చోడు'' ★

**దిగంబర కవిత్వం**

'సమాజం కుళ్ళిన మాట నిజమే. సమాజం పతనం అయిన మాట నిజమే. [illegible] పతనమైన మాట [illegible] కాని ఎంత పతనమైనా, [illegible] కవిత్వం [illegible]

[illegible]

# మనిషిని కుంగదీసే మత్తుమందులు

సేకరణ:
రవీంద్రనాధ్ ఆలపాటి

''ఓ ఈగా! ఈగా! నీకు తిన్నని సరళ రైలు పట్టాలాంటి నిస్సారమైన జీవితం కావాలా? మధుపాన మత్త ఆనందమయ జీవితం కావాలా?'' అని తేనెలో పడ్డ ఈగను అడిగితే– 'నాకు రెండవదే కావాలంటుం'ది ఈగ– అని జార్జి శాంతాయన అంటాడు. ఈగను కాదు. మనలను అడిగితే మనం మాత్రం ఏ మంటాం. తేనె జీవితం వద్దనుకొని నిత్యం వాతలు పెట్టే కఠోర, కడు నిష్ఠుర, వాస్తవిక ప్రపంచంలో బ్రతకాలనుకొంటామా? వాస్తవికత కొట్టే ఎదురు దెబ్బలకు ఎంతమంది నిల్వగలరంటారు? అందుకే నేమో ఈ ప్రపంచం వాస్తవికతా దెబ్బల నుంచి కాచుకోవడానికి ఎన్నో రక్షక కవచాలను తయారుచేసింది. అందుకే మనిషి దేవుణ్ణి సృష్టించుకొన్నాడు. మతాన్ని తయారు చేసుకొన్నాడు. తాను సృష్టించుకొన్న దేవుని, మతం మత్తులో వాస్తవ ప్రపంచం నుంచి దూరంగా పారిపోయి కొంత సాంత్వనం పొందుతున్నా ననుకొంటున్నాడు. మానవుడు సృష్టించింది దేవుణ్ణి, మతాలనే కాదు. ఇంకా అతనికి అనేక రక్షణ కవచాలున్నాయి. మత్తు మందులు, జూదం, త్రాగుడు, సెక్స్, చదరంగం, ధూమపానం, సినిమా, టి.వి. – ఎన్నింటినో ఆశ్రయిస్తున్నాడు. ఇవి లేక జీవితం నిస్సారమనుకొంటున్నాడు.

సెక్స్ విషయం తీసుకోండి. జంతువులు ''ఎద'' కొచ్చినప్పుడే రతికార్యం జరుపుతాయి. అంటే అవి రుతువాలను పాటిస్తాయి. మరి మనిషో? అతడికి రుతువు లేదు. సమయం లేదు. ఎదలేదు. ఎప్పుడు పడితే అప్పుడే. జంతువుకు ఆకలైనప్పుడే తింటుంది. దప్పిక వేసినప్పుడే త్రాగుతుంది. మనిషి ఎప్పుడైనా తింటాడు. త్రాగుతాడు. మరి మనిషి గూడ జంతువులాగే నియమిత కాలాల్లో రతి జరిపి, తిని, త్రాగితే అతడికి జీవితం ఎంత ''బోర్'' కొడుతుందో మనం ఊహించగలం. మన తాత, ముత్తాతలు గంజాయి, భంగు, కొకెయిన్‌లాంటి మత్తు పదార్థాలను కనుక్కొని ఉండకపోతే, పులియబెట్టే, బట్టీ బట్టడం తెలిసి ఉండకపోతే (అంటె సారా తయారీ తెలియకపోతే) జీవితం ఎంత నిస్సారంగా ఉండేది. ఈ ''ఊత కర్ర''లన్నీ లేని జీవితాన్ని ఊహించండి. జీవితం ఎంత నిస్సారంగా ఉంటుంది.

మనకు వేదకాలంనుంచి త్రాగుడూ, జూదం – రెండూ ఎక్కువగా ఉన్నాయి. వేదకాలం ఆర్యుడు చుక్కేసుకొని చిందులు వేశాడు. కావాలంటే తిండిపోతు, త్రాగుపోతు, రౌడీ అయిన ఇంద్రుడు సోమపానంచేసి, కూసిన కారుకూతలను వేదం రికార్డు చేసింది.

''చుక్కేసుకొన్నాను. అడవి గాలిలా అది నన్ను పైకెత్తింది – నేను సోమం పుచ్చుకొన్నాను గదా

రథాన్ని అశ్వాలు ఈడ్చినట్లు (వహించినట్లు) సోమపానం నన్ను లాక్కెళుతోంది – నేను సోమం పుచ్చుకొన్నాను గదా

...

తల్లి ఆవు తన ప్రియమైన దూడ దగ్గరకు
పరుగెత్తినట్లు ఆవేశం నన్ను పైకొంది–
నేను సోమరసం పుచ్చుకొన్నాను గదా

రథంపై ఆసనాన్ని వడ్రంగి వంచినట్లు ఈ
ఆవేశాన్ని నా హృదయం చుట్టూ వంచుతా
ను– నేను సోమరసం పుచ్చుకొన్నాను గదా

నా దృష్టిలో, నలుసులాగా, ఈ ఐదు తెగల
వాళ్ళెవరూ నాకు సరిరారు– నేను సోమ
రసం పుచ్చుకొన్నాను గదా

పైన ఉన్న స్వర్గాలన్నీ నా కాలి గోటికి
సరిరావు– నేను సోమరసం పుచ్చుకొ
న్నాను గదా

నా యశోవైభవం ఈ మహా భూమ్యాకాశా
లను దాటింది. కావాలంటే ఈ భూమిని
(గోటితో) ఎత్తుతాను. ఇక్కడ ఉంచు
తాను, అక్కడ ఉంచుతాను (ఎక్కడ కావా
లంటే అక్కడ ఉంచుతాను)– నేను సోమ
రసం పుచ్చుకొన్నాను గదా

రుగ్వేదం X, 119, 2–9

ఏ పేరుతో అయిన పిలవండి – అది స్వంత వైద్యం అనండి, హాబీ అనండి, ఆనందంలోకి పలాయనం అనండి – మనిషి వాస్తవిక నిష్ఠుర ప్రపంచంతో వేగాలంటే ఏదో ఒక రక్షక కవచాన్ని, వ్యాపకాన్ని – ఆశ్రయించాలిసిందే. ఏదో ఒక ఊత కర్రపై మనిషి తన భారాన్ని మోపవలసిందే.

మనిషి వ్యసనానికి చాలా చిత్రంగా బానిస అవుతాడు. ''ఈ ఒక్క సారికే లే'' – అన్నట్లు తోటి స్నేహితుల బలవంతం పైనో, సమస్యల పరిష్కారంలో విఫలమ య్యాయనే సాకుతోనో, ఆనందమయ జీవితానికి రాజబాట అనో ప్రారంభమవుతుంది. తరువాత అది యజమాని అయి, మనం బానిసలమై పోతాము. జీవితాంతం పెత్తనం చెలాయిస్తుంది. కాలం గడిచిన కొలదీ, రుజు మార్గాన్ని వీడి, వాస్తవానికి దూరంగా జరిగి, ''ఇప్పుడు – ఇక్కడ అస్తిత్వం (now and here existence)'' లో కూరుకు పోతాడు.

మందులు... మందులు... మత్తు మందులు, ఆల్కహాలు, హాషిష్, బ్రౌన్ షుగర్ – లాంటి మత్తుపదార్థాల సేవనం మనదేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఎంతగానో పెరిగిపోయింది. మితవాదులమూ, రామాయణ సంస్కృతికి వారసులమూ అని చెప్పుకుంటున్న, ఈ పవిత్ర భారతావనిలో సరైన లెక్కలు చెప్పడానికి ముందుకురాముగాని, మదిరాపానం, మత్తు పదార్థాల సేవనం బాగా పెరిగిందని అందరం అంగీకరిస్తాము. కాలేజి కుర్రాళ్ళు, అమ్మాయిలే కాదు; ఇది గృహిణులు గూడా అనల్పంగా సేవిస్తున్నారు. అదేమంటే, ''మా సమస్యలను మేము ఆల్కహాలులో ముంచుతున్నాం. ఆ రకంగా బయటపడుతున్నాం'' అంటున్నారు. అచ్చంగా స్త్రీలను మాత్రమే ఇటు వంటి బానిసతనం నుంచి ఉద్ధరించడానికి ''సేవాధన్''లు లాంటి సంస్థలు ఏర్పడ్డాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది.

వ్యసనం అంటే ఏమిటి? అదో రకం జీవ–మస్తిష్క వ్యాధి. అంతేగాని శీలం చెడడం కాదు. దానికి నీతితో సంబంధం లేదు. త్రాగడం లాంటి ఇతర వ్యసనాలకు బానిస కావడంలో పాప పుణ్యాలంత కంటె లేవు. ఇంద్రుడంతటి వాడు విపరీతంగా త్రాగాడు. అతడు పాపికాదు. నేరస్తుడూ కాడు. మనుష్యులెన్ని రకాలున్నారో అన్ని రకాల వ్యసనాలున్నాయి. తమ కిష్టమైన మత్తును సేవించకుండా గడియగడవని వారున్నారు. ఆ మాటకొస్తే, ఏ విధంగా

నైనా సరే, డబ్బు సంపాదన కూడా ఒక వ్యసనమే, తృప్తిలేని వ్యసనము. ఎలా సంపాదించేది కాదు, ఎంత సంపాదించాడు అనేది ముఖ్యం. కాఫీ పుచ్చుకోకపోతే విరేచనం కాని వారున్నారు. క్రమం తప్పక విరేచనం అయితే ఎంత ఆనందదాయకం!

అది కాఫీ కానివ్వండి, ఆల్కహాల్ కానివ్వండి – వాటికి మస్తిష్కం నిబంధితమైంది (Conditioned), అలవాటుపడింది. ఆ వేళకు అవి పడకపోతే, మెదడులో సుఖ కేంద్రాలు (Pleasure centres) ఆక్రోశిస్తాయి. ''బ్రతికి ఉండడంలో ఉండే ఆనందాన్ని (Joie de vivre) ''జీవన లాలస'' (lust for life) ను ఉత్పత్తి చేసేవి ఈ కేంద్రాలే. జీవించక పోవడం కన్నా జీవించడం మంచిదని, సార్థకమని, విలువైందనీ చెప్పేవి ఈ కేంద్రాలే.

రెండు నరాల మధ్య సంధులలోకి నాడీ ప్రేషకాలు (neural transmitters) విడుదలైనప్పుడు సంభవించే రసాయనిక చర్యలను లేదా మనో క్రియాశీల (Phychoactive) సమ్మేళనాలు మెదడు మధ్య భాగంలోని గ్రాహక స్థలాల (Receptor sites) లో బంధితాలైనప్పుడు – ఒకసారి మస్తిష్కం ఇష్టపడడం ప్రారంభించిందంటే, ఇక శరీరం ఇష్ట పూర్తిగా బానిస అయిపోతుంది.

బ్రౌన్ షుగర్‌కు బానిస అయి, దానిని ఛేదించుకొని బయటపడాలని ప్రయత్నించిన ఒక వ్యక్తి కథ ఇలా ఉంది: స్కూల్లో చదివే రోజుల్లోనే అతడు మొదట మార్జువాన (Marjuana) హాషిష్‌లకు అలవాటు పడ్డాడు. ఆ తరువాత బార్‌బిట్యురేట్స్‌కు, ఆ తరవాత బ్రౌన్ షుగర్ (శుద్ధి చేయబడని హెరాయిన్)కు పెరిగాడు.

జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని మొదట్లో కలలుగన్నాడు. ఈ మత్తు మందులు అతనికి జీవితం మీద ఎంతో ఆదుపు విచ్చాయని భావించాడు. మొదట్లో వాటిని సేవించినప్పుడు అతనికి ఎంతో ఆనందమనిపించింది. సమాజాన్ని అతడు లెక్క చేయలేదు. భవిష్యత్తును గురించి అతడెప్పుడూ ఆలోచించలేదు. మత్తు మందులను ప్రేమించాడు. దీనితో జీవితం, పని అస్తవ్యస్తమయ్యాయి. పతనం ప్రారంభం అయింది. ఈ పతనంలో 20సార్లు ఆసుపత్రికి, 4సార్లు పునరావాస కేంద్రాలకు వెళ్ళాడు. ప్రయోజనం లేదు. తాను ''అంచు''కు చేరాననుకొన్నాడు. కుటుంబ బాధ్యతలు ఒత్తిడులు ఎక్కువ అయ్యాయి. వెనక్కు తిరిగి వాస్తవాన్ని ఎదుర్కొనవలసిన సమయం ఆసన్నమైంది. ముందర మానసికంగా, ఆ తరువాత శారీరకంగా ఎదుర్కొనవలసి వుంది.

ఈ మత్తు మందుల సేవనంతో జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదగాలనుకొన్న అతని ఆశలు అడియాసలయ్యాయి. మందులు తనను ఎక్కడకు తీసుకుపోవడం లేదని గ్రహించాడు. వాటి బానిసతనం నుంచి బయట పడాలని గట్టిగా నిర్ణయించుకొన్నాడు. కాని నిర్ణయాన్ని అమలు జరపడం అంత తేలిక కాదు.

ఇలాంటి అభాగ్యుల జీవితాల కథలు ఎన్నో! అసలు ఎవరైన ఈ వ్యసనాలకు ఎందుకు లోనవుతారో కొంచెం పరిశీలిద్దాం. ఈ వ్యసనాలను అధ్యయనం చేసిన మనోవిజ్ఞాన శాస్త్రవేత్త ఒకరు ఇలాంటి వ్యసనాలకు దారితీసే ప్రవర్తనా వ్యవస్థలు మూడు విధాలుగా ఉంటాయన్నాడు. 1. ఉద్వేగపరమైన అస్తిత్వానికి దారితీసే అనుభూతుల్లోని తీవ్రతా స్థాయీ భేదాలను అనుభవించే శక్తిలేకపోవడం 2. ఆత్మోన్నతి (Self-esteem) కి సంబంధించిన బలహీనత. ఈ బలహీనత ముఖ్యంగా అసంపూ

ర్ధంగా ఐక్యీకరణం చెందిన అంతరాత్మ, వస్తుప్రతిమల మీద ఆధారపడడం వలన ఏర్పడుతుంది. అంతేకాక ఈ బలహీనత స్వామరాగ రక్షకత (Narcissitic Protectiveness) మీద ఆధారపడి ఏర్పడుతుంది. 3. ఈ ప్రపంచంలో నెగ్గుకు రావడంలో వ్యక్తి ప్రదర్శించే అపరిపక్వ ఘనీభూత ప్రవృత్తులకు సంబంధించిన ఆలోచన, నిర్ణయాలలోని ఆందోళన, అలజడుల మీద ఆధారపడినది. ఈ మూడు రకాల ప్రవర్తనా వ్యవస్థలే కాక, వ్యసనాలకు కారణాలు చాలా ఉన్నాయి. తోటి వారి ఒత్తిడి, మిత్రబంధం ప్రభావం, పెంపకం, భార్యాభర్తల మధ్య సామరస్యం లేకపోవడం, తల్లిదండ్రులిద్దరిలో ఒకరు దూరం గావడం లేదా చనిపోవడం – లాంటి అనేక కారణాలతో బాధితులయ్యే వారు వ్యసనంలో సాంత్వనం పొంద యత్నిస్తారు.

కారణాలలాగే మత్తు పదార్థాలూ అనేకం. ఎవరికి కావలసినవి వారికి ఉన్నాయి. తమ ఆలోచనలను, అనుభూతులను స్వేచ్ఛగా, బహిరంగంగా, బాహాటంగా అభివ్యక్తం చేయలేని పిరికివారికి ఆల్కహాల్ బాగా పనికి వస్తుంది. ఆల్కహాలు పుచ్చుకొన్న వారికి, ఇంద్రుడికిలా, చెరుకును పోగొట్టి మిథ్యాదర్పాన్ని నిలబెడుతుంది.

కాని కొంతమంది మనుషులు బహిర్ముఖులుగా ఉంటారు. ప్రతి దానిని బాహాటంగా ప్రదర్శిస్తారు. నలుగురితో పులుముకొంటూ, పటాటోపం ప్రదర్శిస్తారు. వీరు కానబిస్‌ను సేవిస్తే, యూంగ్ (Jung) భాషలో చెప్పాలంటే, అంతర్ముఖులై (Introverts) పోతారు. గుల్లలోకి నత్త దూరినట్లు, వీరు బాహ్యంనుంచి ఉపసంహరించుకొంటారు.

దైనం దిన జీవితంలో విసగటను, బోర్‌డమ్‌ను అధిగమించి, దినచర్యను సాఫీగా కొనసాగించాలంటే కాఫీ, టీ, సిగరెట్లు దోహదం చేస్తాయి.

జీవిత సమస్యలతో వేగిపోయి, నిరాశావహులైన వారికి దేవుడు ఒక మత్తు మందు. అతని సేవనం ఉపశమనాన్ని కలిగించవచ్చు. ఓ భగవంతుడా! ఈ భారాన్ని నేను వహించ లేను. నీ భుజాల కెత్తుకో. నీవే నా కష్టాల కడలి దాటించాలి'' అని ప్రార్థించి గోడకు చేరిగిల పడి సొమ్మసిల్లిన వానికి ఆ ప్రార్థన ఉపశమనం కలిగించినట్లుగా భావిస్తాడు. కాని సమస్యలు వాస్తవాలు. వాటి పరిష్కారం దేవుడు మందు చేయలేదు.

ఇక హెరాయిన్ విషయానికి వస్తే, పొద్దుపోని వారికి అంటే కాలం గడవని వారికి, ఏమీ తోచని వారికి, వాళ్ళకు తెలియకుండానే కాలం గడిచేట్టు చేస్తుంది. కాని ఇది కాలాన్ని కబళించడంతోపాటు జీవితాన్నే స్వాహా చేస్తుంది.

జీవితాశయాలు, అలవాట్లు మనిషిని పట్టుకొనే మాట నిజమే అయినా, ఈ మందులు శరీరాన్ని పట్టుకొంటాయి. ''శారీరక వ్యసనాలు'' ఏర్పడతాయి వీటి వల్ల. ఉదాహరణకు హెరాయిన్ దయలేని రాకాసి ప్రేయసి. అలవాటు పడ్డవాడు ఆమె తోడు లేక ఘడియ గడపలేడు. ఆల్కహాల్ మంచి ఊతకర్ర. దాని సాయం లేక త్రాగుబోతు నడవ లేడు. కొకెయిన్ ఏవేవో ఆశలు రేపెడుతూ ఉంటుంది. ఇక మనో విస్తారకాలైన మందులు (Psychedelic drugs) (ఇవి మనస్సును వ్యాకోచింపజేస్తాయి) – L.S.D. లాంటివి – ''నీవు వస్తున్నావో, పోతున్నావో లేదా రెండూ చేస్తున్నావో'' నీకు తెలియకుండా చేస్తాయి. కాఫీ, పొగాకులను విపరీతంగా సేవిస్తే, అవి

కణజాలంలోకి తొలుచుకుపోయి క్యాన్సర్‌కు దారితీయవచ్చు.

పైన చెప్పిన అన్ని సందర్భాలలోను జీవితాలు అలా కావడానికి కారణం మెదడులో జనించిన "మానసిక - చాలన" ఉత్తేజాలు. ఈ ఉత్తేజాలు కారణంగా ఏర్పడే రసాయనిక ప్రతిచర్యలను మస్తిష్క కణాలు "ప్రేమి"స్తాయి. "ఇష్ట" పడతాయి. ఆ ప్రతిచర్యలకు రుచి మరుగుతాయి. రుచి మరిగి వాటిల్లో "తగులు" కొంటాయి. తగులుకొంటే మరి విడివడవు. ఇహ ఆ తరవాత నాడీ ప్రేషకాలు (neuro-transmitters) ఆ ప్రతిచర్యలను ఇంకా ఇంకా పంపాలని మస్తిష్క గ్రాహకాలు ఎదురు తెన్నులు చూస్తాయి. ఈ విధంగా కాలంతోపాటు మెదడు అధికాధిక ఉత్తేజాన్ని కోరుతుంది.

వ్యసనాలకు బానిసలైన వారు వ్యసన జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఈ జీవితాన్ని నిరర్థకంగా నిస్సారంగా భావిస్తారు. కొంత మంది మాత్రం ఈ గుర్తింపు లేకుండానే తుది శ్వాస తీస్తారు.

కాని ఒకసారి ఉల్లాసం (మత్తు పానీయం సేవించినప్పుడు కలిగించే స్థితి) అవసాదం (depression) గా రూపాంతరీకరణం చెందినప్పుడు - అదే సరైన సమయం వాస్తవాన్ని ఎదుర్కోవడానికి. దురదృష్టవశాత్తూ, ఆ సమయంలోనే, సంతోషకర ఉద్దీపనలు ఇచ్చే శరీరం - మనస్సు, రెండూ కూడా సహాయ నిరాకరణం చేస్తాయి. మెదడేమో సంతోష సమయాన్ని (సేవించే సమయాన్ని) గుర్తు చేయక మానదు. శరీరం మత్తు కోసం ఆక్రోశించి ఆక్రోశించి కుప్పకూలి పోతుంది.

వ్యసనాలన్నిటిలో King Size వ్యసనం, రాజకీయ అధికార వ్యసనం. ఒక్క మాటలో చెప్పాలంటే, అన్ని వ్యసనాలు కలిపి రంగరించితే వచ్చే వ్యసనమే అధికార వ్యసనం. దీన్ని చరిత్ర కూడా ఋజువు చేస్తుంది. అదే "తండ్రిని చంపి రాజ్యాన్ని కొచ్చిన తనయు"ని చరిత్రలు కోకొల్లలు. ★

కొంతమంది రాజకీయ రంగంలోను, సాహిత్య రంగంలోను వెంటనే పోస్టల్ స్టాంపు రావాలంటారు. [illegible] మొదటిదాన్ని [illegible]. ప్రజాస్వామిక [illegible] రావాలంటున్నారు. సాహిత్యరంగంలో పోస్టల్ స్టాంపు రావాలని వెర్రి కేకలు వేస్తున్నారు సంధించిన వారిలాగా.

వర్గ సంబంధాలను సమాజంలో పరిశీలించి చూస్తే, కార్మికుల బలం చాలతక్కువగా వుంది. మధ్యతరగతి వారిబలం ఎక్కువగా వుంది. [illegible]

మధురస్మృతి:

# సాటి వారిలో వాసికెక్కిన గూడవల్లి రామబ్రహ్మం



కవివై, సర్వ కళా ధురంధరుడవై,
గాంధర్వ విజ్ఞుండవై
సువిశాలోన్నత భావభావితుడవై
శోభిల్లు నీ శేముషీ
రవి నాంధ్రుల్ తమ యఱ్రులెత్తి
కనుపర్వం బక్షి పర్వంబుగం
బ్రవిలోకించితి రయ్య నిప్పుడిదె
రామబ్రహ్మ విద్వన్మణీ

శతావధాని, పండిత ప్రకాండుడు వేలూరి శివరామశాస్త్రిగారు 1939లో చెన్న పట్నంలో గూడవల్లి రామబ్రహ్మం గారిపై చెప్పిన పద్యమిది.

ఈనాడు సినిమా దర్శక, నిర్మాతగా మాత్రమే ఏ కొంతమందికో ఎరుకలో వున్న రామబ్రహ్మంగారు ఆనాడు చెన్నపట్నం ఆంధ్ర జన జీవనాన్ని సుసంపన్నం చేసిన ప్రముఖులలో ఒకరు. ఆ మాటకు వస్తే దేశోద్ధారక బిరుదాంకితులు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి తర్వాత మళ్లీ అంతగా ఆంధ్ర సారస్వతులకూ, కళాకారులకూ, ప్రజాహిత జీవులకూ అండగా నిలిచిన వారు రామబ్రహ్మంగారు ఒక్కరే.

మేధావి రాజనీతిజ్ఞుడు ఎం.ఎన్. రాయి గారు పర్యటనకు వస్తే చెన్నపట్నంలో ఆంధ్రుల పక్షాన ఆయనను ఆహ్వానించి సభ ఏర్పాటుచేసి, ఆంధ్ర మేధావులకు ఆయన పరిచయం కలిగించిన వారు రామబ్రహ్మం గారు.

వ్యావహారిక భాషా ఉద్యమ సారథి గిడుగు వెంకట రామమూర్తి పంతులుగారు ఆంధ్ర సాహితీపరులకు తమ తుది సందేశం ఇవ్వాలనుకుంటే అందుకు తగు ఏర్పాటుచేసి వారి తుది కోరికను తీర్చింది రామ బ్రహ్మంగారు.

చెన్నపట్నం హైకోర్టుకు తొలిసారి ఒక 'తెలుగు వెలుగు' – పాకాల వెంకట రాజమన్నారు ప్రధాన న్యాయమూర్తిగా నియుక్తులైనపుడు వారి గౌరవార్థం అభినందన సత్కార సభ ఏర్పాటుచేసి, పట్నంలోని ఆంధ్రులకు రాజమన్నారుగారిని సన్నిహిత పరిచింది రామబ్రహ్మంగారు.

ఈ విధంగా రామబ్రహ్మంగారు చిరస్మరణీయంగా చేసినవి లెక్కకు మిక్కిలి.

కృష్ణా జిల్లా గన్నవరం తాలూకాలోని ఒక కుగ్రామం నందమూరు. ఆ గ్రామంలో గూడవల్లి వారిది సంపన్న కుటుంబం. కుటుంబంలో మూడవ బిడ్డ రామబ్రహ్మం. ఈ ముద్దుల అబ్బాయికే చదువు సాములు అబ్బాయి. స్వభావానికి పరిసర ప్రభావం తోడై సాహిత్య కళారంగాల వైపు ఆకర్షితుడై వాడు ఈ షావుకారు రైతు బిడ్డ. రచనా వ్యాసంగం ఆయనను వశపరుచుకుంది. ఆంధ్రనాటక రంగానికి, సాహిత్యరంగానికి కూడా అది 'స్వర్ణ యుగం'. ఆ యుగ ప్రభావం బాగా పనిచేసి రామబ్రహ్మం మంచి విమర్శకుడైనాడు. 'వ్యాపారం పురుష లక్షణం' అనేదానికి నిరూపణగా 'ఫ్రెండ్స్ అండ్ కో' అని ఒక దుకాణం పెట్టాడు. కళాకారులతో, సాహితీపరులతో, మిత్రులతో కాలక్షేపమే ప్రధానమై ఆ దుకాణం అనతికాలంలోనే మూత పడింది అదంతా విజయవాడలో. ఆ సమయంలోనే చెన్నపట్నం నుంచి గాజాల రామమూర్తిగారు ప్రచురిస్తున్న 'సమదర్శిని' వార పత్రికలో మనసుకు నచ్చిన రచయిత ఉద్యోగం లభించింది. ఆ అవకాశాన్ని తన మనో వికాసానికే కాక, స్వయం ప్రకాశానికి కూడా వినియోగించుకో గలిగాడు రామబ్రహ్మం. జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారు, చల్లపల్లి జమీందారు యార్లగడ్డ శివరామ ప్రసాద్‌గారు 'ప్రజామిత్ర' వారపత్రిక పెట్టినప్పుడు దానికి సంపాదకుడు అయ్యాడు.

## ప్రజామిత్ర

అనాటి జస్టిస్ పార్టీ ప్రచారాంగంగా ప్రారంభమైన ప్రజామిత్ర రామబ్రహ్మం ప్రజ్ఞ, ఉత్సాహం, చొరవతో అనతి కాలంలోనే జాతీయ వారపత్రికగా మార్పు చెందింది. సముద్రాల వెంకట రాఘవాచార్య, శ్రీనివాస శిరోమణి, కపిల కాశీపతి, నార్ల వెంకటేశ్వర రావు, ఆంధ్ర శేషగిరిరావు, ముద్దా విశ్వనాథం ప్రభృతి ఉద్దండుల సహకారంతో రామబ్రహ్మం ఆ పత్రికను సాటిలేనిదిగా తీర్చి దిద్దారు. లేత గులాబిరంగు తళుకు గితంపై అచ్చు అయ్యే ఆ పత్రిక శిష్ట వ్యావహారిక భాషతో చవులూరిస్తూ కంటికీ మనసుకీ ఉల్లాసం కలిగిస్తూ వుండేది.

తాపీ ధర్మారావుగారి 'దేవాలయాలపై బూతు బొమ్మల' వ్యాసాలు; విశ్వనాథ సత్యనారాయణగారి 'జేబు దొంగలు'; వేలూరి శివరామశాస్త్రిగారి 'రాముని బుద్ధిమంతుతనం', 'సర్వేసు పీలునామా'; గుడిపాటి వెంకటచలంగారి 'అరుణ' నవలలు; తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి రాష్ట్రగానం; కొడవటిగంటి కుటుంబరావు, త్రిపురనేని గోపీచంద్ గార్ల వ్యాసాలు ప్రచురించిన ప్రజామిత్ర స్థాయి ఎట్టిదో వేరుగా చెప్పనవసరం లేదు.

ఈనాడు పెద్దగా, గొప్పగా భావించబడుతున్న పరిశోధనాత్మక వార్తా కథనాన్ని రామబ్రహ్మం ఆనాడే రుచి చూపించారు. మన సినిమా పరిశ్రమ ప్రారంభ దినాలు అవి. విలాస జీవన లాలసులైన ధనవంతులను, మధ్య తరగతి వారిని సినిమా తారల ఎరజూపి వంచించి, పబ్బంగడుపుకునే ప్రయత్నాలు కొన్ని అప్పట్లో జరిగాయి. ఆ సంబంధమైన వివరాలను, వ్యయ ప్రయాసలతో, సేకరించి రామబ్రహ్మం ప్రజామిత్రలో పరంపరగా ప్రచురించారు. ఆ వ్యాసాలు ఎంతో సంచలనం కలిగించటమేకాక, ఎంతోమంది జీవితాలను చక్కదిద్దాయి.

యథార్థ నేర గాథలను కథలుగా తెలుగు పాఠకులకు అందించ నారంభించింది కూడా రామబ్రహ్మం ప్రజామిత్రే. 'సూకరాజు హత్య', 'వెంకట నారాయణ హత్య' ఆ కాలంలో ఆంధ్ర దేశాన్ని అట్టుడికించాయి. ఈ కేసుల వివరాలను ప్రజామిత్ర ప్రచురించిన తీరుతో తెలుగు పత్రికా పాఠకుల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది.

తత్కాల రాజకీయాలను పద్యం, గేయం, సోది, ఏల పదాలు, బుర్రకథ, బుడబుక్కల పాట – రీతులలో వ్యంగ్యంగా విమర్శించే పద్ధతిని కూడా రామబ్రహ్మం ప్రజామిత్ర ద్వారా ప్రచారంలోకి తీసుకువచ్చారు. కొన రాజు రాఘవయ్యచౌదరికి ఖ్యాతితెచ్చింది ఆ వ్యంగ్య రచనలే.

అప్పట్లో ఇంకే పత్రికా చేయని పనులు ఇవి. అందుకే అన్ని పత్రికలకు ప్రజామిత్ర తలమానికంగా వుండేది.

## సినిమా రంగం

తెలుగు సినిమా నిర్మాణం 1930లోనే ప్రారంభమైనా తెలుగువారు సినిమాలు తీయటం 1933లోగాని ప్రారంభం కాలేదు. అప్పటికి రామబ్రహ్మం నాటక విమర్శకుడు, పత్రికా రచయితగానే కాకుండా గండికోట పతనం నాటకకర్తగా, నాటక కళా పరిషత్తు సంయుక్త కార్యదర్శిగా, ప్రజామిత్ర సంపాదకుడుగా తెలుగునేల నాలుగు చెరగులా తెలిసిన మనిషి అయ్యారు. సినిమా విశిష్టతనూ, శక్తినీ గ్రహించి ఆ రంగంపై శ్రద్ధాసక్తులు చూపనారంభించారు.

బందరు పినపాల వెంకట దాసుగారు కొందరు తమిళ మిత్రులతో కలిసి 1933లో వేల్ పిక్చర్స్ సంస్థ నెలకొల్పారు. తెలుగులో సీతాకళ్యాణం, తమిళంలో పట్టినత్తార్ చెన్నపట్నంలోనే తీయనారంభించారు. రామబ్రహ్మం దాసుగారితో పరిచయాన్ని అవకాశంగా తీసుకుని ఆ చిత్రాల నిర్మాణాన్ని సన్నిహితంగా పరికించి సాధక బాధకాలను ఆకళింపు చేసుకున్నారు. విజయవాడ కురుకూరి సుబ్బారావు, పారేపల్లి శేషయ్యలను ప్రోత్సహించి సరస్వతీ టాకీస్ సంస్థను ఏర్పరచి 'ద్రౌపదీ వస్త్రాపహరణం' చిత్ర నిర్మాణంలో కూడా చురుకుగా పాల్గొని అనుభవం గడించారు. ఆ రీత్యా తమిళ మిత్రుడు కె. సుబ్రహ్మణ్యం తీసిన తెలుగు చిత్రం 'బాల యోగిని'కి సహ దర్శకుడు అయ్యే అవకాశం రామబ్రహ్మానికి లభించింది. అంతే, రామబ్రహ్మం స్వంతంగా సారథీ

ఫిలింస్ స్థాపించి 'సారథి రామబ్రహ్మం' అయిపోయారు. తెలుగు సినిమా పరిశ్రమకు సారథీ ఫిలింస్, సారథీ ఫిలింస్‌కు తాను 'సారథి'గా వుండటం, సినిమాను ప్రజా హితానికి, ప్రజా కళ్యాణానికి 'సాధనం'గా చేయడం ఆయన పరమాశయంగా పరిణమించింది. సారథీ ఫిలింస్ తీసే చిత్రాలు ప్రబోధాత్మకంగా వుండాలని ఆయన తపన. మాలపిల్ల, రైతుబిడ్డ ఆ తపననే ప్రతిఫలిస్తాయి. ఆ రోజులలో బ్రాహ్మణ బాలుడు మాలపిల్లను పెళ్లాడటము ఇతివృత్తంగా చిత్రం తీయటానికి ఎంత సాహసం కావాలో ఈనాటి వారు వూహించనైనా లేరు. అట్లాగే జమీందార్లపై రైతుల తిరుగుబాటును కథగా చేసుకోవటం కూడా. రామబ్రహ్మానికి ఆ సాహసం తత్కాల సాంఘిక రాజకీయ పరిస్థితుల ప్రభావం వల్లా ఒక ఆశయానికి అంకితం అయిన జీవిత సరళి వల్లా లభ్యమయింది. కథల ఎన్నిక, పాత్ర చిత్రణ, పాత్రధారుల (గోవిందరాజుల సుబ్బారావు, బళ్లారి

రాఘవ, గిడుగు సీతాపతి) ఎంపిక – రామ బ్రహ్మం దృక్పథాన్నీ, శ్రద్ధాసక్తులనూ, నేర్పునూ సూచిస్తాయి. అంతకు మించి ఆయన సామాజిక స్ఫురణను, చైతన్యాన్ని వ్యక్తపరుస్తాయి.

రామబ్రహ్మం తీసిన చిత్రాలలో తక్కిన వన్నీ ఒక ఎత్తు, 'పత్ని' ఒక్కటీ ఒక ఎత్తు. ఆయన కళాభిజ్ఞతకూ, కళా పిపాసకూ ప్రబల నిదర్శనం ఆ చిత్రం. శిలప్పదికారం నాటి తమిళ కళా వైభవాన్ని తిరిగి ప్రదర్శించ టానికి రామబ్రహ్మం చూపిన శ్రద్ధ, పడిన శ్రమ ఇంతా అంతా కాదు. ఆ చిత్రంలో వినియోగానికి 'రుంజ' అనే వాద్యం వాయించే వారి కోసం ఎన్నో జిల్లాలు పర్య టించారు రామబ్రహ్మం. చిత్రాన్ని తమిళ కళా విమర్శకులు ఇ. కృష్ణయ్యర్ ప్రభృతులు చూసి రామబ్రహ్మాన్ని ఎంతో ప్రశంసిం చారు. ఆ చిత్రం రామబ్రహ్మానికి సంపాయిం చిపెట్టిన ప్రతిష్ఠ మాలపిల్ల, రైతు బిడ్డ తెచ్చిన ప్రఖ్యాతిని మించినది.

## వ్యాపార దక్షత

రామబ్రహ్మం వ్యాపార దక్షుడు అనిపిం చుకున్నది సినిమా రంగంలోనే. ఆ దక్షతే ఆయనను అంత వరకూ కునుకుతూ వున్న కె. సుబ్రహ్మణ్యం యునైటెడ్ ఆర్టిస్ట్స్ సంస్థకు మేనేజింగు డైరెక్టరును చేసింది. రామబ్రహ్మం యాజమాన్యంలో ఆ సంస్థ మోషన్ పిక్చర్ ప్రొడ్యుసర్స్ కంబైన్‌గా మారి వ్యాపార రీత్యా కుదటపడింది. ఆ సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని రామబ్రహ్మం అట్ట హాసంగా జరిపించి, అటు పరిశ్రమలోని పాటి వారినుంచీ, ఇటు తమిళ, తెలుగు, ఆంగ్ల పత్రికల వారినుంచీ ప్రశంసలు పొందారు. ఆ సంస్థ స్టూడియోయే దరిమిలా జెమినీ స్టూడియో అయి కాలగతిలో ఒక సినిమా డగా రూపాంతరం చెందింది.

## దూరదృష్టి

సినిమా దేశాభ్యుదయానికి ఎంతో తోడ్ప డగలదని రామబ్రహ్మం విశ్వాసం. అందు చేత ఆ పరిశ్రమ కట్టుదిట్టమైన పద్ధతులలో అభివృద్ధి చెందాలని ఆయన అభీష్టం. అందుకు ఆయన ఉత్తకబుర్లలో ఆగక, 1945లో తాను దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి అధ్యక్షుడుగా వున్నప్పుడు ఫిలిం పరిశ్రమ ప్రగతికి ఒక పథకాన్ని రూపొందిం చారు. అప్పుడు ఆ మండలి కార్యాలయ కార్యదర్శిగా వున్న ఊరంకి రామారావు గారు ఆ పథకం తయారుచేయటానికి ఎంతో తోడ్పడ్డారు. యావద్భారతంలోని సినిమా పారిశ్రామికులు ఆ పథకాన్ని ఎంతో ప్రశంసించారు. అటువంటి పథకం ఒకటి తమ మండలి అధ్వర్యాననే తయారైందన్న విషయం ఈనాటి ఆ మండలి నిర్వాహకుల కైనా తెలుసో తెలియదో!

## వ్యక్తిత్వం

రామబ్రహ్మం పొడగరీ కాదు, పొట్టీ కాదు. స్థూలమూ కాదు, సన్నమూ కాదు. సమపాళంగా చూడముచ్చటగా వుండే వారు. చురుకైన కనులు, వెడల్పయిన నుదురు, బట్టతల, నాగపూరు నారింజ రంగు. ఏదో అక్రమం జరిగి ఆగ్రహం వస్తే తప్ప సాధారణంగా చాలా సౌమ్యంగా వుండే వారు. సరసంగా మాట్లాడే వారు. కోరా ఖద్దరు పంచ, లాల్చీ, జరీ అంచుల కండువా ఆయన దైనందిన దిరీసు. కవి, పండిత, నట, గాయకులతో సమఘాయాలో వ్యవహ

రించే సామర్థ్యం, చాకచక్యం కలవారు. జాతీయవాది, దేశభక్తుడు.

స్వాతంత్ర్యం పొందటానికి దేశ విభజన తప్పదని తేలిన నాడు (1946) ఆయన పడిన వేదన పర్యవసానమే 'పల్నాటి యుద్ధం' చిత్ర నిర్మాణ సంకల్పం దేశం అఖండతను, సమగ్రతను కాపాడుకోవటం ఎంత అవసరమో ఆ చిత్రంద్వారా ప్రబోధించాలని ఆయన పూనిక త్రిపురనేని గోపీచంద్ గారిని పురమాయించి, ఎంతో పరిశోధన జరిపించి ఆ చిత్రానికి సినేరియో రూపొందించారు కాని ఆ చిత్రాన్ని పూర్తిచేసే భాగ్యానికి, ఆయుస్సుకు ఆయన నోచుకోలేదు ఎల్.వి. ప్రసాద్ గారు ఆ చిత్రాన్ని పూర్తి చేయవలసివచ్చింది.

రామబ్రహ్మం గారిని మూర్తీభవించిన సౌహార్దం అని సూక్ష్మంగా వర్ణించవచ్చు సకల జనుల యెడల సౌహార్దంతో మెలిగే వారు అదే ఆయన సాటి వారిలో వాసికెక్కటానికి, తరువాత తరాల వారు తనను గురించి ఒక మంచి మాట చెప్పుకోవడానికి సావకాశం కల్పించింది, 'వేలూరి' అంతటి వారిచేత విద్వన్మణీ, విద్వత్ఖనీ అని వినుతింపచేసింది ★

– ఎం.ఎస్. శర్మ

## సాహిత్యం – పత్రికలు

సాహిత్యం వాస్తవ జీవితానికి ఎంత దూరంగా వుంటే అంత బాగా తెలుగు అభిరుచులకు నచ్చుతున్నది. వాస్తవ జీవితాన్ని ప్రతిబింబించడమూ, ఉత్తమ హృదయ సంస్కారానికి ప్రేరణ ఇవ్వటమూ సాహిత్య లక్ష్యాలుగా చలామణి కావటం లేదు. [illegible] కరమైన జీవిత వాస్తవాన్ని విస్మరింపటానికి మద్యం లాగే ఒక సాధనమయింది. [illegible] సాహిత్య వర్తకానికి రేడియో ఒక [illegible] యిన పరిచారిక. సాహిత్య [illegible] [illegible]మైన [illegible].

– [illegible]

ఇప్పుడు ఏర్పడింది మధ్యతరగతి. [illegible] [illegible] ప్రజాస్వామిక వ్యవస్థ. సాహిత్యం [illegible] [illegible] [illegible] కొనం [illegible]. [illegible] [illegible] స్థితి [illegible]. [illegible] [illegible] [illegible].

– 1946లో రాసిన [illegible]

# పద్మ విదూషక్ జజశ

పూర్వకాలంలో విదూషకులు ప్రధానంగా రాజాస్థానాలలోనే వుండేవారు. ఇప్పుడు అలా కాదు. వైద్య వృత్తిలో, న్యాయవాదులలో, నటులలో, రచయితలలో, ఇంజనీర్లలో అనేక ఇతర వృత్తులలో విదూషకులు కోకొల్లలుగా కానవస్తున్నారు.

ప్రతి కవీ నేడు జ్ఞానపీఠ్ పురస్కారం పొందాలని కోరుకుంటాడు. కాస్త పేరున్న కవి యూరప్‌లో పర్యటించి అక్కడ సంస్థలతో సంబంధాలు పెంచుకుని నోబెల్ బహుమతి కోసం ఎదురు చూస్తాడు. ప్రతి సమాజంలోనూ కవులంటే ఎంత గౌరవముందో అంత హాస్యదృష్టి ఉందనుకోవాలి. షేక్‌స్పియర్ నాటకం జూలియస్ సీజరులో సిన్నా అనే కుట్రదారుడుంటాడు. (వీళ్లంతా కుట్రపన్ని సీజరును చంపుతారు). రోడ్డు మీద వెళ్తున్న జనం ఒకతన్ని పట్టుకుని కుట్రదారుడు సిన్నా అనుకుని చంపేయ బోతారు. ''అయ్యా నేను కుట్రదారుణ్ణి కాదు. సిన్నా అనే పేరుగల కవిని'' అంటాడు ఆ పెద్ద మనిషి. వెంటనే జనం చెడ్డకవిత్వం రాసినందుకు ఇతన్ని చంపేద్దాం అనుకుంటారు.

అది సరే కాని సంతోష్ నారాయణ్ కార్పొరేషను మేనేజింగు డైరెక్టరు మిత్రులు జనమే జయశర్మ గారికి పద్మ విదూషక్ బిరుదు వొచ్చినందుకు నాకు చాలా ఆనందంగా వుంది. తెలుగు సాహిత్యానికి యథాశక్తి సేవచేస్తున్న వారిలో జజశ వొకరు. ఆయన ముఖ్యంగా కాంపిటీషన్ కవితలు చక్కగా అల్లుతారు. ఏ సబ్బు కంపెనీ వారో వాళ్ల సబ్బు గురించి అందమైన కవితలల్లిన వారికి బహుమతులు ఇస్తాం అంటారనుకోండి. జజశ వెంటనే రాసేస్తారు.

'ఫలానా సబ్బు వాడండి రోజూ
జీవితం మీద మీకు పెరుగుతుంది మోజు''

రాయడంతో ఊరుకుంటే ఆయన గొప్పతనం ఏముంది? వెంటనే కార్పొరేషను జనరల్ మేనేజరుని పిలిచి తన కప్లెటు చదివి వినిపించి సిబ్బంది అందరికీ ఈ లైన్లను సర్క్యులేట్ చేయమంటారు. ఆఫీసు సిబ్బందిలో బున్నికంగార్ అనే గాయకుడు వున్నాడు. అతను వెంటనే ఈ లైన్లకు ట్యూన్లుకట్టి పాటను ఎంతో శ్రావ్యంగా పాడతాడు. జజశగారి గదిలోకి ఫైళ్లు తెచ్చే కుర్రాళ్లూ, మిగతా సిబ్బందీ ఈ పాట పాడుకుంటూ గదిలోకి వస్తే ఆయన మొహం కాంతితో నిండిపోతుంది.

జజశగారికి మరో సరదా వుంది. అది ప్రతి సాయంకాలం ఉపన్యాసాలు యివ్వడం నగరంలో వుండే వివిధ సంస్థల వారు తనను పిలుస్తారో, పిలవరో అని బెంగపడి చివరకు వొక సుముహూర్తాన వొక పెద్ద ఆడిటోరియం కార్పొరేషన్ తరఫున నిర్మించి సభలు నిర్వహించుకునే వారికి నామ మాత్రపు అద్దె తీసుకుని ఆ హాలు ఇవ్వడం మొదలుపెట్టాడు జజశ. అయితే వొక షరతుమీద ఆ ఆడిటోరియం అద్దెకిస్తారు. అక్కడ సభ జరపబోయే నిర్వాహకులు జజశగారిని అధ్యక్షులు గానో, ప్రధాన అతిథిగానో, ప్రారంభకులుగానో పిలవాలి.

నిర్వాహకులపై తన పట్టు పెంచుకోవడానికి ఇటీవల జజశ మరో ఐటమ్ ప్రవేశపెట్టారు ఆడిటోరియం కావలసిన వాళ్లు తనను పిలవడమే కాకుండా తను చెప్పిన కాంపీర్‌ను కూడా పిలవాలి అని ఆమె భారీ శరీరాన్ని చూసి ఎవరో చమత్కరించారు ఈమె నారీమణి కాదు, లారీమణి అని ఆవిడా, జజశ కలిసి మొత్తం కార్యక్రమాన్ని పాండవోద్యోగ విజయాలు నాటకంలా నడిపించేస్తారు

జజశగారికి ఇంకో సరదా కూడా వుంది అది ఇంగ్లీషులో ఉపన్యాసాలివ్వడం కొన్ని సభల్లో ఆయన ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడుతూ వుంటే మరో మైకు ముందు ఆయన శిష్యుడొకడు నిలబడి తెలుగులోకి తర్జుమా చేస్తాడు ఇద్దరూ కాస్సేపు ప్రేక్షకులతో సాహిత్య కబడ్డీ ఆడేస్తారు

ఈమధ్య జజశ బాగా డీలా పడ్డారని ఎవరో అన్నారు కారణం తెలుసుకుందామని వాళ్ల కార్యాలయానికి వెళ్లాను వాళ్లు చెప్పింది ఇదీ ఆ మధ్య జజశ ఓ సభకు అధ్యక్షత వహించడానికి వెళ్లారట. హాలులో ఒక్క పిట్ట కూడా లేదు. ఆయన ఉగ్రనరసింహమూర్తి ఐపోయి నిర్వాహకులను చెడామడా తిట్టాడట. వెంటనే కార్యకర్తలు రోడ్డు మీదకు వెళ్లి "అయ్యా అద్భుతమైన కార్యక్రమం. జజశగారు ఉపన్యాసం ఇవ్వడమే కాకుండా పాడతారు నృత్యం చేస్తారు. వొచ్చి చూడండి" అని జనాన్ని పట్టుకుని కాన్వాస్ చేయడం మొదలెట్టారుట.

హాలు నిండిందో లేదో గాని ఆ తర్వాత జజశగారు కార్యక్రమాలు బాగా తగ్గించుకున్నారుట.

(ఈ స్కెచ్ ఎవరినీ వుద్దేశించి రాసినది కాదని మనవి. ఇందలి పాత్రలు పూర్తిగా కల్పితములు)

–గో(పా)ల చక్రవర్తి

## ఆలూరి బైరాగి

జీవితం గురించి బైరాగికున్న అవగాహన భయంకరమైనది. ఆయన వ్రాసిన కవితా ఖండికల్ని పరిశీలిస్తే బైరాగి మీద అస్తిత్వ వాద ప్రభావం, యం.ఎన్. రాయ్ ప్రభావం వుంది. బైరాగి వ్రాసిన "కవి సమస్య" చదివితే భావుకమైన కవికి ఒక ప్రత్యేకమైన స్థితిలో ఏదో అవ్యక్తమైన అనుభూతి కలుగుతుంది. అటువంటి స్థితిని చెప్పేందుకు ప్రయత్నించటం ద్వారా బైరాగి అవ్యక్తమును వ్యక్తపరచగలిగారు. కవి తాత్విక సిద్ధాంతం ప్రభావాన్ని కవితా రూపం ఇవ్వటం గొప్పతనం.

– దా.రా

# అద్వైతం: శంకరుడిదా, గౌడపాదుడిదా?

రావిపూడి వెంకటాద్రి

లైట్ మూడ్ లో వ్రాస్తున్నా ననుకోకపోతే ఒక ప్రస్తావన తెస్తాను.

ఒకసారి ఓ సంస్కరణవాద ప్రియుల సభలో ఓ వెంకయ్య ప్రసంగం చేస్తున్నాడు. అది వింటున్న మా మిత్రులొకరు ''వెంకటాద్రి గారూ, ఈయన సమర్థిస్తున్నది భౌతిక వాదాన్నా, లేక భావవాదాన్నా!'' అని అడిగారు. ''భౌతికవాదాన్ని సమర్థిస్తు న్నాననుకొంటూ ఆయన మాట్లాడుతున్నారు. కాని, జరుగుతున్నది మాత్రం బావవాద సమర్థనే'' అని నేనన్నాను. ''అందుకే కావాలి, ఈయన్ని అందరూ అద్వైతం వెంకయ్య అంటారు'' అన్నారామిత్రులు. ఇది జరిగి 10 సంవత్సరాలు దాటింది. అద్వైతుల్ని అలా అంటారన్న భావం నాలో నిలదొక్కుకున్నది అప్పుడే.

ఈ ప్రస్తావన ఎందుకు తెస్తున్నానంటే – ఒక లక్ష్యం, అర్థం, విషయ సమన్వయం లేకుండా మాటలు దొర్లించడాన్ని అద్వైతం అనడం జాతీయ వాచకం (Idiom) గా మారిపోయింది. – ముఖ్యంగా తెలుగు భాషా సంప్రదాయంలో.

కాని, అసలు అద్వైతమంటే ''రెండూ కానిది'' అని అర్థం.

అలా ''కానిదాన్ని'' చెప్పడమే హిందూ 'తాత్విక' సంప్రదాయం.

ఏది అవునో తెలియక, ''ఇది కాదు – ఇది కాదు'' అని చెప్పుకుంటూ పోయే ప్రక్రియనే నేతి (న + ఇతి = ఇది కాదు) వాదమంటాం. (Elimination process)

బ్రహ్మమంటే ఏమిటి అని ప్రశ్నిస్తే ''బల్ల కాదు, పుల్ల కాదు, బెల్లం కాదు, చింతపండు కాదు'' అని చెప్పుకుంటూ పోతారు తప్ప. అసలా బ్రహ్మమనేది ఏమిటో చెప్పరు. అదంటే ఏమిటో తమకు తెలియదని నిజాయితీగానే చెపుతారు కూడా. అలా తమకు తెలియని దాన్ని డొంక తిరుగుడుగా చెప్పడానికి ప్రయత్నించడంవల్ల అద్వైతులేమి చెపుతున్నదీ అర్థం కాదు. చెప్పేవాడికి తెలియనిది వినేవాడికి ఎలా అర్థమవుతుంది? అయినా తమకు తెలియనిది వినేవాడికి ఎలా అర్థమవుతుంది? అయినా, తమకు తెలియని దాన్ని గురించి అద్వైతులు శతాబ్దాలుగా చెపుతూనే వున్నారు. అందుకే ''చెప్పేవాడికి, వినే వాడికి ఇద్దరికీ అర్థం కానిదే అద్వైతం'' అని 'విప్రనారాయణ' నాటకంలో దేవదేవి పాత్ర అన్నట్లు గుర్తు.

తాము చెప్పే అద్వైతం ఉపనిషత్తుల్లోనే వుందని అద్వైతుల వాదన. ఉపనిషత్తులు వేదాల తోకలు కాబట్టి, అవి చెపుతున్న వంటున్న వాదాన్ని వేదాంతమంటారు. వారి ప్రకారం వేదాంతమంతా అద్వైతం కావాలి. కాని, వేదాంతంలో ద్వైత, విశిష్టాద్వైత, శుద్ధాద్వైతాది శాఖలు కూడా వున్నాయి. కాబట్టి, ఉపనిషత్తులు అద్వైతాన్ని ప్రతిపాదించాయనే వాదాన్ని వేదాంతులే అంగీకరించడం లేదని తెలుతుంది. అందుకే, ఉపనిషత్తులు అద్వైతాన్ని ప్రతిపాదించాయనే వాదాన్ని వేదాంతులే అంగీకరించడంలేదని తెలుతుంది. అందుకే ఉపనిషత్తుల సూత్రీకరణగా చెప్పబడుతున్న 'బ్రహ్మ సూత్రాలకు' ఆయా వేదాంత శాఖలవారు తమ తమ వాదాలకు అనుగుణంగా భాష్యాలు వ్రాసుకున్నారు. కాబట్టి ఉపనిషత్తులు అద్వైతాన్ని ప్రతిపాదించాయనే వాదం నిలవదు. అందువల్ల బ్రహ్మ సూత్రాలు కూడా అద్వైతాన్ని ప్రతిపాదించాయని చెప్పడానికి వీలులేదు. ఏ ప్రతిపాదనలైనా భాష్యకారులవే.

మాండూక్యోపనిషత్తుకు వ్రాసిన కారికల్లో తొలిసారిగా అద్వైతాన్ని ప్రతిపాదించిన గౌడపాదుడు బ్రహ్మ సూత్రాల ప్రస్తావన యెక్కడా యెత్తలేదు. అందువల్ల బ్రహ్మసూత్రాలు అద్వైత గ్రంథం కాదనిపిస్తుంది. అంతేకాదు, గౌడపాద కారికలకు భాష్యం వ్రాసిన శంకరుడు అందులోని అద్వైతాన్ని బ్రహ్మసూత్ర భాష్యంలో యిరికించాడు తప్ప, శంకరుడికి ముందుకాని, తర్వాతకాని బ్రహ్మసూత్రాలకు భాష్యాలు వ్రాసిన ఆచార్యులెవ్వరూ దాన్ని అద్వైతంపరంగా వ్యాఖ్యానించలేదు. బ్రహ్మసూత్రాలను ప్రస్తావించిన భగవద్గీత సైతం అద్వైత గ్రంథం కాదు. సరికదా, అది ఏకాంతి వైష్ణవ గ్రంథం. కాబట్టి బ్రహ్మసూత్రాలకు (గీతకూ, ఉపనిషత్తులకు కూడా) శంకరుడు కావాలని అద్వైతం పరంగా కృత్రిమ భాష్యం వ్రాశాడని తెలుతుంది. అయినా అద్వైత సిద్ధాంత ప్రవక్తగా చెప్పుకోవాలంటే, గౌడపాదుణ్ణే చెప్పుకోవాలి. కాని, శంకరుణ్ణి కాదనేది నిర్వివాదం. ''దేవతలకు సైతం దుర్లభమైన అద్వైతామృతాన్ని వేద వ మహా సముద్రాన్ని చిలికి బయటికి తీసిన పరమగురుడికి పాదాభివందనం చేస్తున్నా''నని కారికాభాష్యం చివర శంకరుడే చెప్పుకొన్నాడు. (అమ్నోంతరస్థ... అమృత మిదమమ రైర్దుర్లభం భూతహేతోర్యస్తం పూజ్యాభిపూజ్యం పరమగురుమముం పాదపాతైర్న తోస్మి)

గౌడపాదుడు శంకరుడి గురువైన గోవిందపాదుడికి గురువంటారు. మాండూక్యోపనిషత్తుకు ఆయన వ్రాసిన కారికల్లో మొదటి (ఆగమ) ప్రకరణంలో తురీయావస్థనీ, రెండో (వైతథ్య) ప్రకరణంలో మిథ్యావాదాన్నీ, మూడో (అద్వైత) ప్రకరణంలో ఆత్మాద్వైతాన్నీ ప్రతిపాదించాడు. మనో విజ్ఞాన పరిచయం లేనివారికి, ఆధునిక శాస్త్రీయ భౌతికవాద దృక్పథం కరువైన వారికి ఆ భావవాద మార్మిక ధోరణి 'అందని లోతుల్లో' వున్నట్లనిపిస్తుంది. నాలుగో (అలాతశాంతి) ప్రకరణంలో గౌడపాదుడు సృష్టివాదుల్ని ఖండించినా, అందలి భావాలు, పారిభాషిక పదాలు, వాదనారీతి అంతా నాగార్జునుడి శూన్యవాద బౌద్ధాన్ని ప్రతిబింబిస్తున్నది. అందుకే దానికి శంకరుడు వ్రాసిన భాష్యంలో అది బౌద్ధానికి సంబంధించిన వస్తువుకాదని ఎంతగానో మొత్తుకోవలసి వచ్చింది. అయినా, అతనికి ప్రచ్ఛన్న బౌద్ధుడన్న బిరుదూ, నాస్తికుడన్న

చిరుదూ తప్పలేదు. ఏది యేమైనా, ప్రస్థానత్రయ భాష్యాల్లో శంకరుడు చొప్పించిన అద్వైత మాయావాదం గౌడపాదుడిదే ననడంలో అవంత సందేహం లేదు. గౌడపాదుడి కృషిలో దార్శనిక లక్ష్యం కన్పిస్తుంది. కాని శంకరుడిలో అది మృగ్యం. పాండిత్య ప్రకర్షతో మాయావాదాన్ని పరాకాష్టకు చేర్చడంలోనే ఆయన ప్రత్యేకత ప్రదర్శితమవుతుంది.

''రెండు లేవు'' అని చెప్పే అద్వైతం ''ఒక్కటే వున్నది'' అని ఎందుకు అనడం లేదు. ఇది అసలైన ప్రశ్న.

లేనిదాన్ని (బ్రహ్మం) ఉన్నదని చెప్పడం కోసం ఉన్నదాన్ని (ప్రపంచం) లేదని రుజువుచేయాలి కాబట్టి, 'రెండోది లేదు' అని చెప్పడానికి 'మాయ' అనే 'మూడోదాన్ని' తీసుకురావలసి వచ్చింది. ''రెండు లేవు'' అనే దానికి వారి భాషలో ''ప్రపంచం లేదు'' అని అర్థం. అందువల్ల అద్వైతం ఆవశ్యంగా ప్రపంచ మిథ్యా వాదాన్ని ఆశ్రయించక తప్పలేదు. అందుకే గౌడపాదుడు తన కారికల్లో మొదటి ప్రకరణంలోనే మిథ్యావాదాన్ని ప్రారంభించి, రెండో ప్రకరణంలో మాయావాదాన్ని ప్రసిద్ధంచేసి మూడో ప్రకరణంలో అద్వైతాన్ని చేపట్టాడు.

వైతథ్యంలో గౌడపాదుడేమి చెప్పిందీ లోగా మనం కొంత చూచాం. ఆ కారికలకు భాష్యం వ్రాసిన శంకరుడు ఆయా సందర్భాల్లో బ్రహ్మాన్నీ, వర్ణాశ్రమాచార ధర్మాలనూ దూర్చడం తప్ప, కొత్తగా చేసిందేమీ లేదని గమనించాం. అయినా మాయావాదాన్ని, అద్వైతాన్ని గురించి గౌడపాదుడేమి చెప్పిందీ మరోసారి మననం చేసుకుంటే, అద్వైతం చాటున దాగిన నయాశాంకరుల నిజస్వరూపం బయటపడుతుంది.

జాగ్రదవస్థ, నిద్రావస్థ, స్వప్నావస్థ ఈ మూడూ మిథ్య అని మొదటి ప్రకరణంలో (3, 4, 5) గౌడపాదుడు చెప్పాడు. నాల్గవది తురీయావస్థ, అదే సత్యమైనదన్నాడు. అది అదృష్టం, అవ్యవహార్యం, అగ్రాహ్యం, అలక్షణం, అచింత్యం, అవ్యపదేశ్యం, ఏకాత్మ ప్రత్యయసారం, ప్రపంచోపశమం, శాంతం, శివం, అద్వైతం అన్నాడు. అదే ఆత్మ అని కూడా అన్నాడు.

అంటే అది కనపడదు, అనుభవానికి అందదు, అర్థం కాదు. దానికి లక్షణాలు లేవు, ఊహకు అందదు, అది ఫలానా అని చెప్పడానికి వీలులేనిది, ఆత్మసారం తప్ప వేరుకానిది. ప్రపంచం కానిది, శాంతి నిచ్చేది, శుభం చేకూర్చేది, రెంకుకానిది — అని భావం. ఆ మైకమే బ్రహ్మైక్యమని అద్వైత భావం. అంటే, మనిషి తెలివిగా వున్నప్పుడు తెలుసుకునేది అసత్యమనీ, తెలివి కోల్పోయిన తర్వాత మాత్రమే సత్యాన్ని చేరతాడనీ పై వర్ణన తాత్పర్యం, అంతేకాదు, ఈ ప్రపంచంలో వాడే ఏ భాషలోనూ దాన్ని వ్యక్తీకరించడానికి శబ్దాలు దొరకవు. ఏ ప్రక్రియల వల్లనూ అది గ్రాహ్యం కాదు.

రెండో ప్రకరణంలో గౌడపాదుడు మాయావాదాన్ని నగ్నంగా బయటపెట్టాడు. మనకు కలలో కన్పించే వస్తువులన్నీ ఎలా భ్రమలో, అలానే మెలకువలో కన్పించే వాస్తవ ప్రపంచమంతా భ్రమేననీ; ఏ వస్తువులైనా మనం చూచేటపుడే వుంటాయి కాని చూడకముందూ, చూడడం ఆపిన తర్వాత వుండవు కాబట్టి – మనం చూచేటపుడు ''ఉన్నట్లు'' మనకు కన్పించేదంతా భ్రమ అనీ, ఆద్యంతాల్లో లేని వస్తువులు మధ్యలో కూడా వుండవనీ అంటాడు.

మరి ఈ వస్తువులన్నీ ఏమిటి అని అడిగితే, అవి వస్తువులు కావు భావాలనీ, మాయా ప్రభావంవల్ల ఆత్మ భావాలను వూహిస్తుందనీ; ఇంద్రియ జ్ఞానం వూహేకాని వాస్తవం కాదనీ; త్రాడును చూచి పాము అని ఎలా భ్రమ చెందుతామో అలానే మాయ ప్రభావంవల్ల భావాలనే వస్తువులుగా ఆత్మ వూహిస్తుందనీ అంటాడు.

మాయవల్లనే విశ్వం వున్నదనే భ్రమకల్గుతున్నది కాని, నిజానికి విశ్వంలేదనీ, చావు పుట్టుకలు, బంధమోక్షాలు లేవనీ, ఈ అంశాన్ని తెలుసుకోవడమే పరమార్థమనీ అంటాడు.

త్రాడులో పామును, ఎండమావుల్లో నీటిని చూపించే అద్వయాత్మను బహుత్వ భ్రమ బంధించదనీ, దాన్ని తెలుసుకొని, దొరికింది తింటూ, తాపత్రయం లేకుండా, స్తుతి – నిందలకు శ్రాద్ధాది సంస్కారాలకు అతీతంగా జడవత్తుగా వుండటమే సత్యంతో తాదాత్మ్యం చెందడమనీ అంటాడు.

అద్వైతంలో మాయావాద భాగం ఇదే. అద్వైతులు ప్రపంచం లేదంటున్నారనేది ఒక్కటే ఇందులో మనకు అర్థమవుతుంది కాని, అలా ఎందుకు అంటున్నారో మనకు అర్థం కాదు.

కలలోని అనుభవం భ్రమ అయితే, ఇలలోని అనుభవం ఎలా భ్రమ అవుతుందో మనకు అర్థం కాదు. మెలకువలో కనే పగటికలలు, నిద్రలో అసంకల్పితంగా జరిగే చర్యలు (పొర్లడం, గోకుకోవడం వగైరా) అద్వైతం ప్రకారం ఏ క్యాటెగరీకి చెందు తాయో అర్థం కాదు.

చూస్తున్నప్పుడు కన్పించే వస్తువు చూడకముందు, చూడడం ఆపిన తర్వాత ఎందుకు, ఎలా కన్పించాలో — అది కన్పించకపోతే లేనట్లు ఎందుకు, ఎలా అవుతుందో మనకు అర్థంకాదు.

ఆద్యంతాల్లోనే కాక మధ్యలో కూడా లేని బ్రహ్మన్ని వున్నదని ఎలా భావించాలో; మధ్యలో వున్న దాన్ని ఆద్యంతాల్లో వున్న దానిగా ఎందుకు భావించరాదో; ఇప్పు డున్న భూమిని ఇంతకుముందు, ఇటు తర్వాత లేదని ఎలా భావించాలో; ఆదిలో లేనిదాన్ని (విమానం, రాకెట్టువగైరా) ఉనికిలోకి తెచ్చినపుడు అదిలేదని ఎలా అనాలో; మా తాత యిప్పుడు లేడు కాబట్టే ఇంతకు ముందెన్నడూ లేడని ఎలా తీర్మానించుకో

(సశేషం)

# బాలెట్ - బులెట్

సేకరణ: మంజూలత

''హత్యలు ప్రపంచగతి నెప్పుడూ మార్చలేదు'' అని డిజ్రేలీ ఒక సందర్భంలో పేర్కొన్నారు. ప్రపంచం అంతటా మొత్తంమీద జరిగే విశేషాల దృష్ట్యా ఆయనన్నది బహుశా నిజం కావచ్చు. కాని గత 50 ఏళ్ళలో జరిగినన్ని రాజకీయ హత్యలు, ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. లీ హార్వే ఆస్వాల్డ్ ప్రెసిడెంట్ కెనెడీని, కౌంట్ వాన్ స్టాఫెన్‌బెర్గ్ అనే వ్యక్తి హిట్లర్‌నీ హత్య చెయ్యకుండా ఉంటే, ప్రపంచం గతి ఈవిధంగానే ఉండేదా?

## రాజీవ్‌గాంధీ:

1948 జనవరి 30వ తేదీన మహాత్మాగాంధీని తుపాకితో కాల్చినప్పటి నుంచి, ఈ దేశ రాజకీయ జీవితాన్ని బాంబులు, బులెట్‌ల హింసాత్మకత సంక్షుభితం చేస్తూనే వచ్చింది. ఇటీవల దీనికి గురైన వ్యక్తి రాజీవ్‌గాంధీ. భారత దేశానికి ఇరుగు పొరుగు దేశాల నాయకులు కూడా హత్యలకు లోనయ్యారు. సిలోన్ ప్రధానమంత్రి సాలమాన్ బండారు నాయకేని బౌద్ధ భిక్షువులు కాల్చి చంపారు. బంగ్లాదేశ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌ను, ఆయన కుటుంబాన్ని సైనిక తిరుగుబాటులో ఊచకోత కోశారు. పాకిస్తాన్‌లో జనరల్ జియా-ఉల్-హక్‌ను విమానంలో పేల్చేశారు.

భారత ఉపఖండంలో రాజకీయ హత్యలు ఎంత సాధారణమయ్యాయంటే, వాటి వల్ల ఆ దేశ రాజకీయాలలో వచ్చే మార్పులు స్వల్పంగానే ఉంటున్నాయి. దేశ రాజకీయ నాయకత్వంలో ఆ వంశంవారే కొనసాగుతున్నారు. నిదానంగా హత్యా సంక్షోభం సమసిపోతుంది. అంతకు ముందుటి నుంచి ఉన్న సమస్యలు మృత నాయకుడి వల్ల కలిగిన శూన్యాన్ని మరపిస్తాయి. శ్రీమతి బండారు నాయకే తన భర్త హత్యానంతరం ఆయన రాజకీయ స్థానాన్ని భర్తీ చేశారు. రాజీవ్‌గాంధీ తన తల్లి హత్యానంతరం ఆమె రాజకీయ స్థానంలోకి వచ్చారు. ఈ రెండు సంక్షుభిత దేశాలూ, 19వ శతాబ్దపు తొలి కాలపు రష్యా గురించి కౌంట్ మన్‌స్టర్‌కు ఒకరు చేసిన వివరణను ధ్రువ పరుస్తున్నాయి: ''ప్రతి దేశానికీ ఒక సొంత రాజ్యాంగ (స్వభావం) ఉంటుంది. మనది రాజకీయ హత్యలతో అప్పుడప్పుడు కొంచెంగా పల్చబడే తిరుగులేని (absolutism) నియంతృత్వం.''

ఇటీవల ప్రచురితమయిన ''ది ఎసాసినేషన్ ఫైల్ (డబ్ల్యు.ఎచ్. ఆల్లెన్)'' అనే దానిలో బ్రియాన్ బెయిలీ స్థూలంగా రాజకీయ హత్యలు అయిదు రకాలుగా గుర్తించాడు. మొదటిది పీడితులైన పాలిత ప్రజల కోసం చేసే నిరంకుశ పాలకుడి హత్య. కాలిగులా (Caligula) ను, చెకొస్లొవేకియాలో నాజీ పాలకుడైన రెయిన్ హార్డ్ హెయిడ్రిచ్ (Reinhard Heydrich) ను, జార్ ప్రభువు నికొలస్ II ను హత్య చేసింది ఆయా ప్రజలకు పరిపాలన నుంచి స్వేచ్ఛ కలిగించడానికే.

రెండో రకం, రాజకీయ ప్రత్యర్థిని హత్య చెయ్యడం. బహుశా స్టాలిన్ ఆదేశం పైదే కావచ్చు, తలమీద ఐస్‌పిక్‌తో కొట్టగా మృతుడైన ట్రాట్‌స్కీ హత్య దీనికి ఉదాహరణ. అట్లాగే 1983లో మనిలా ఎయిర్‌పోర్ట్‌లో హత్యకు లోనైన బెనిగ్నో ఆక్వినో అప్పటి ప్రెసిడెంటు మార్కోస్‌కి శక్తిమంతుడైన రాజకీయ ప్రత్యర్థి. ఈ రకమైన హత్యల వల్ల హత్యకు లోనైన నాయకులు ప్రజల దృష్టిలో మృతవీరులుగా మారి, తమ ప్రత్యర్థులపై మరణించి కూడా గెలుపు సాధిస్తారు. బెనిగ్నో ఆక్వినో హత్య విషయంలో ఇదే జరిగింది.

మూడోది, వీలుకోసం చేసే రాజకీయ హత్య; అంటే రాజకీయంగా ఇబ్బందిగా, అడ్డంకుగా మారిన వ్యక్తిని హత మార్చడం. థామస్ బెకెట్, రాస్‌పుటిన్‌ల హత్యలు ఇటీవల జరిగిన కాంగో ప్రధాని లుముంబా హత్య ఇందుకు ఉదాహరణలు.

నాలుగో రకం టెర్రరిస్ట్‌లు చేసే హత్యలు. రాజకీయ కారణాలుగా జరిగే హత్యల్లో బహుశా వీటి సంఖ్యే అధికం కావచ్చు. ఈ విధమైన హత్యకు గురైన వారిలో ప్రముఖులు రెడ్ బ్రిగేడ్ లు కిడ్ నాప్ చేసిన ఇటాలియన్ ప్రధాని ఆల్డోమోరో, ముస్లిం ఫండమెంటలిస్ట్‌ల తిరుగుబాటు కుట్రలో మరణించిన ఈజిప్ట్ నాయకుడు అన్వర్ సాదత్. లెబనాన్ దేశపు ఇటీవలి చరిత్ర ఈరకం హత్యలకు అద్దం పడుతున్నది.

అయిదో రకం, ప్రతీకాత్మక హత్య. అంటే, ఒక భావాన్ని అంతమొందించే ప్రయత్నం. లేదా, తమకు జరిగిన అన్యాయానికి కారకుడని భావించిన ఒక ప్రముఖ వ్యక్తిపై కక్ష తీర్చుకోవడం. ఈ రకమైన హత్యలకు లోనైనవారికి ఉదాహరణలుగా ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినండ్ , మార్టిన్ లూథర్ కింగ్‌లను పేర్కొనవచ్చు.

మార్టిన్ లూథర్ కింగ్‌ను హత్య చేసిన జేమ్స్ ఎర్ల్ రే కూడా చివరి వర్గానికి చెందినవాడే. కొన్ని భ్రమలకు లోనై హత్య చేసినవాడే. ఇటువంటి హంతకులు సాధారణంగా తమ వ్యక్తిగత జీవితంలో బాధకు లోనైనవారో, లేదా మానసిక రుగ్మత గలవారో అయిఉంటారు. దక్షిణాఫ్రికా ప్రధాని హెండ్రిక్ వెర్‌వోర్డ్‌ను పొడిచి చంపిన పార్లమెంటరీ

దూతను అతరువాత మానసిక రోగి అని తేల్చారు. సౌదీ అరేబియా పాలకుడు కింగ్ ఫైజల్‌ను ఆయన అన్న కొడుకే కాల్చి చంపడానికి కారణం, తన అన్నను చంపిన వాడిని ఆ రాజు శిక్షించలేదని, హంతకుడు భావించడమే. ఇదివరకటి స్వీడిష్ ప్రధాని ఒలోఫ్ పామేను ఎవరు, ఎందుకు హత్య చేశారనేది ఎవరికీ తెలియకుండా ఉండిపోయిన రహస్యం. కేవలం ఒక 'నటి' దృష్టిని ఆకట్టుకోవడానికిగాను రొనాల్డ్ రీగన్‌పై హత్యా ప్రయత్నం చేసిన జాన్ హింక్‌లే ఒక మానసిక రోగి.


రాజకీయ హత్యలు చరిత్రపై ఎటువంటి ప్రభావం కలిగించలేదని వాదించడం చరిత్రను సవ్యంగా పరిశీలించకుండా చేసిన ఊహ మాత్రమే. శక్తిమంతమైన రాజ్యాంగాలు గల దేశాలు, తమకు కలిగిన విఘాతాలను, తక్కిన దేశాల కంటే, అంటే శక్తిమంతులైన వ్యక్తుల నాయకత్వంలో మాత్రమే ఉన్న దేశాల కంటే బాగా తట్టుకోగలవు. U.S.A. జాన్ ఎఫ్. కెనెడీ హత్యను తట్టుకొని బాగా నిలబడగలిగింది. కాని కెనడీయే జీవించి ఉంటే వియత్నాం యుద్ధం ఆవిధంగానే జరిగి ఉండేదా అనేది అనుమానాస్పదమైన విషయం.

## గోర్బచెవ్, మావోలు:

ప్రెసిడెంట్ గోర్బచెవ్‌ను గాని, మావో-ట్సె-టుంగ్‌ను గాని వారు అధికారానికి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూపుమాపి ఉంటే, సోవియట్ యూనియన్‌లోను, చైనాలోను వారి పరిపాలన కాలంలో జరిగిన చారిత్రాత్మకమైన మార్పులు జరిగే ఉండేవనడం ఊహించలేని విషయం.

ఒక వ్యక్తి ప్రపంచగతిని తన ఒకే ఒక చర్యతో మార్చాలని ప్రయత్నించడమే రాజకీయ హత్య. అందువల్లే రాజకీయ హంతకులు తమ చర్యలకు పశ్చాత్తాపం పడడమనేది దాదాపు జరగదు. అదే కారణంగానే, ప్రపంచ సంఘటనలను ఎప్పటికప్పుడు తెలియజేసే ఈ టెలివిజన్ ప్రచార యుగంలో ఈవిధమైన రాజకీయ హింసా ప్రవృత్తి రోజు రోజుకూ పెరగడం సహజమే. ★


**Noted crime writer P.D. James views murder as a catalystic event that could reveal hidden guilts, tensions, loves, hates and jealousies**



రవీంద్రనాథ్ ఠాగూర్ 130వ జయంతి

MISIMI/ మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 021

Postal Regd. No.H/SD/191



చిత్రకారుడు: డా. సంజీవదేవ్